# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ)బుధవారం 28 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition


## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజా గొంతుక డెస్క్



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రేయింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి తో పాటు సంబంధిత శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు.జీహెచ్ఎంసీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారం తీసుకొని సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కు శుభాకాంక్షలు

ప్రజా గొంతుక డెస్క్



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం పై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ లాయర్ల కృషితోనే కవితకు బెయిల్ వచ్చిందన్నారు. కవితను బయటికి తీసుకొచ్చేందుకు కృషిచేసిన.. అభిషేక్ మను సింఘ్వీని రాజ్యసభ సభ్యునిగా ఎన్నుకునేందుకు కేసీఆర్ మద్దతు ఇచ్చారని ఆరోపించారు. అలాగే కవితకు బెయిల్ రావడం కాంగ్రెస్, బీఆర్ఎస్ సమిష్టి విజయం అని పేర్కొన్నారు.. ఇందులో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ శుభాకాంక్షలు తెలుపుతున్నానని బండి ట్వీట్ చేశారు.

## రాజ్యసభ సభ్యుడిగా అభిషేక్ మను సింఘ్వీ ఎన్నిక

ప్రజా గొంతుక డెస్క్



రాజ్యసభ సభ్యుడిగా అభిషేక్ మను సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవమైంది. తెలంగాణలో రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసింది. రాజ్యసభ అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, ఇండిపెండెంట్గా పద్మరాజన్ నామినేషన్ దాఖలు చేశారు. అయితే, ఎమ్మెల్యేలు బలపరచకపోవడంతో పద్మరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీంతో రాజ్యసభ సభ్యుడిగా సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవమైంది.

## బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక డెస్క్



ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయటంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సుప్రీంకోర్టుకు ఉద్దేశాలు ఆపాదించేలా కామెంట్స్ చేసిన బండి సంజయ్ తీరును తప్పుబట్టారు. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ ఆమెకు బెయిల్ లభించింది. బుధవారం మధ్యాహ్నం 2:45 గంటలకు ఢిల్లీ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్నారు.ఢిల్లీ లిక్కర్ కేసులోఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ ఆమెకు బెయిల్ లభించింది. బెయిల్ కోసం రూ. 10 లక్షల పూచీకత్తు సమర్పించాలని సూచించింది. సాక్షులను ప్రభావితం చేయకూడదని ఆదేశించింది. దీంతో దాదాపు 165 రోజుల తర్వాత కవిత జైలు నుంచి బయటకు రానున్నారు.ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలా విజయమంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ లాయర్ చేసిన కృషితో ఒకరికి బెయిల్ వస్తే... బీఆర్ఎస్ సపోర్ట్ కారణంగా ఒకరు రాజ్యసభలో స్థానం పొందారంటూ వివాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత బెయిల్ కోసం తొలుత వాదనలు వినిపించిన లాయర్కు కాంగ్రెస్ తరపున రాజ్యసభ సీటు వచ్చేలా కేసీఆర్ రాజకీయ చతురత ప్రదర్శించారంటూ ఆయన చేసిన ట్వీట్ చేశారు. వైన్ అండ్ డైన్ క్రైమ్ లో పార్టనర్స్ అయిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కంగ్రాట్యులేషన్స్ అంటూ ఆయన స్థాయిని మరిచి సుప్రీంకోర్టు తీర్పును అపహాస్యం చేసేలా బండి సంజయ్ కామెంట్స్ చేశారు.దీనిపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర హోంశాఖ సహాయశాఖ మంత్రిగా ఉన్న బండి సుప్రీంకోర్టు తీర్పుపై అభ్యంతరం వ్యక్తం చేయడం సరికాదని తెలిపారు. గౌరవప్రదమైన స్థానంలో ఉండి ఇలా స్పందించడమేంటని నిలదీశారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కారంగా తీసుకుని బండి సంజయ్పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఏవీ రంగనాథ్ ఇంటివద్ద పోలీసులు భద్రత

ప్రజా గొంతుక డెస్క్



హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇంటివద్ద పోలీసులు భద్రత పెంచారు. మధురానగర్ కాలనీ డీ-81లోని ఆయన ఇంటి వద్ద ఇద్దరు సెక్యూరిటీతో కూడిన ఔట్ పోస్టు ఏర్పాటు చేశారు. నగరంలో చెరువులు, కుంటల్లో అక్రమ కట్టడాల తొలగింపును వేగవంతం చేసిన నేపథ్యంలో ఆయనకు ఏమైనా ముప్పు ఏర్పడవచ్చనే అనుమానంతో ప్రభుత్వం ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేసింది.హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో ఆక్రమణలనుకూల్చివేస్తూ సంచలనాలకు కేంద్ర బిందువుగా మారిందిహైడ్రా. అక్రమ నిర్మాణదారులంతా ఎక్కడ బుల్డోజర్ తమవైపునకు వస్తుందోనని భయంతోహడలెత్తిపోతున్నారునగరంలో అక్రమ కట్టడాల తొలగింపు విషయంలో హైడ్రాకమిషనర్ రంగనాథ్ దూకుడుగావ్యవహరిస్తున్నారుకూల్చివేతల్లో వెనక్కి తగ్గని హైడ్రా అధికారులు.. సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ను కూడా నేలమట్టం చేశారు. మరోవైపు హైడ్రా చేస్తున్న పనుల మీద దుమారం కూడా రేగుతోంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే రాజాసింగ్ మద్దతు

ప్రజా గొంతుక డెస్క్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే రాజాసింగ్ మద్దతు తెలిపారు. చెరువులను కాపాడాలని సీఎం సంకల్పం తీసుకోవటం అభినందనీయమని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం పూర్తి కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఓవైసీ బ్రదర్స్ బెదిరింపులకు భయపడొద్దని ఎమ్మెల్యే తెలిపారు. వేల మంది యువత మద్దతు ఉందని అక్బరుద్దీన్ బెదిరిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మాదిరి భయపడకుండా రేవంత్ రెడ్డి ముందుకెళ్లాలనిసూచించారు.ఓవైసీ బ్రదర్స్ను బొక్కలో వేసిన సీఎంగా కిరణ్ కుమార్ రెడ్డికి పేరుందని గుర్తుచేశారు. ఉచిత విద్య పేరుతో ఓవైసీ సోదరులు కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. చెరువులో 12ఎకరాలు ఆక్రమించి ఫాతిమా కాలేజ్ను నిర్మించారన్నారు. అసదుద్దీన్ ఓవైసీ బంగ్లా కూడా ప్రభుత్వ స్థలంలోనే ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎంకు గులాంగిరి చేసిందని విమర్శించారు. కలెక్టర్ సాయంతో గోషామహల్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములుమాయమవుతున్నాయని రాజాసింగ్ పేర్కొన్నారు.

## ప్రజారోగ్య రంగానికి చంద్రబాబు సర్కార్ ఉరితాడు బిగిస్తుంది

ప్రజా గొంతుక డెస్క్



ఏపీలో ప్రజారోగ్య రంగానికి చంద్రబాబు సర్కార్ఉరితాడు బిగుస్తోందని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి మండిపడ్డారు. సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందకుండా చేస్తోందని ఎక్స్(ట్విటర్) వేదికగా నిలదీశారు.

"ఇప్పటికే స్పెషలిస్టు వైద్యుల సహా సిబ్బంది నియామకాల్ని ఆపడంతో జీరో వేకెన్సీ పాలసీకి గండి కొడుతున్నారు. మరోవంక బిల్లులు చెల్లించకుండా ఆరోగ్య శ్రీని నీరుగారుస్తున్నారు. తద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం తిరిగి ఆస్తులు అమ్ముకునే పరిస్థితిని తీసుకు వస్తున్నారు. ఈ ఏడాది కొత్తగా ప్రారంభం కావాల్సిన ఐదు మెడికల్ కాలేజీలను ఉద్దేశపూర్వకంగా మీరు నిర్లక్ష్యం చేయడం దీనికి ఇంకో సాక్ష్యంగా నిలుస్తోంది. ఈ ఏడాది ఆ కాలేజీల్లో తరగతులు ప్రారంభం కాకపోవడం మీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం." అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి
అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ )



నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం,అనుముల మండలం, కొత్తపల్లి గ్రామ వాస్తవ్యులు.చింతల సతీష్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.వారి నివాసంలో వారి పార్థీవ దేహాన్ని సందర్శించి, నివాళు లు అర్పించిన.నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించిన సతీష్ మృతి బాధాకరమని, వారి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్సీ తో పాటు.నల్గొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ సంఘం అధ్యక్షులు వర్ర వెంకటరెడ్డి,అనుముల మండల మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్,నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముఖ్య సలహాదారుడు ఆదాసు విక్రమ్,హాలియా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు తెలంగాణ సత్యం, మరియు గ్రామస్తులు తదితంఁలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో 35 కోట్లతో అమృత్ 2.0 స్కీం ద్వారా నీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా ప్రజాగొంతుక ప్రతినిధి. ఆగస్టు. 27.24.

ఈ అమృత్ స్కీం ద్వారా మున్సిపాలిటీ పరిధిలో నీటి అవసరాలకోసం 4 వాటర్ ట్యాంక్ లతో 47కిలో మీటర్ల పైప్ లైన్ తో ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇవ్వబోతున్నాం. మన ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కే అత్యధికంగా నిధులు కేటాయించాము. మినీ ట్యాంక్ బండ్, పార్క్, డబల్ బెడ్ రూం ఇండ్లు, సీసీ రోడ్లు, డెనేజీ పనులు చేస్తున్నాం. నేడు మనం శంకుస్థాపన చేసుకుంటున్న ఈ అమృత్ స్కీంతో మున్సిపల్ ప్రజలకు స్వచ్ఛమైన తాగునిటీని అందిస్తామన్నారు. పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేస్తున్న మినీ ట్యాంక్ బండ్ ప్రాంతంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాని ప్రాతినిధ్యం వహించిన శాసనసభ్యుల విగ్రహాలను పెట్టి వారిని గౌరవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మెగా కంపెనీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ గేట్ మీటింగ్

ప్రజా గొంతుక బాలానగర్

బాలానగర్ పరిశ్రమ హెచ్.ఏ.ల్ లో ఈ నెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో భాగంగా మంగళవారం హెచ్.ఏ.ల్ లో సౌత్ గేట్ వద్ద హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, ప్రెసిడెంట్ విజయప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ గతం లో బి.యం.యస్ యూనియన్ నాయకులు ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయటం లో విఫలమయ్యారని, గత ఎన్నికల్లో గెలిచిన తరువాత కార్మికుల సమస్యలు పరిష్కరించటం లో గోరంగా విఫలం చెందారని, 2 సంవత్సరాల 10 నెలలు కాలక్షేపం చేసి ఇప్పుడు మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తున్నారని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండకట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మెనేజ్మెంట్ కు అనుకూలంగా వ్యవహరిస్తుందని కార్మిక చట్టాలను మార్చాలని చూస్తుందని వారు తెలిపారు. హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ను గెలిపిస్తే కార్మికులు ఎదురుకుంటున్న సమస్యల ను యాజమాన్యం తో చర్చించి పరిష్కరిస్తామని రాబోయే 2027 వేజ్ రెవిజన్ ను మంచిగా చేస్తామని.హైదరాబాద్ లోకల్ డివిజన్లో ఉన్న కార్మికుల సమస్యలు మహిళా కార్మికుల సమస్యల తో బాటు ఫిసికల్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేస్తామని వాగ్దానం చేసారు. సీనియర్ నాయకులు శాస్త్రి, బి.యన్.సుదర్శన్, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ను ఈ ఎన్నికల్లో మషాల్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గణేష్, సిబ్గతుల్లాహ్, ప్రవీణ్, చంద్రావు నాయక్,సురేష్,రాంచందర్, వెంకటపతి,అన్వర్, జోగారావు, సునీత,లత,నీలవేణి,బాబీ,సుధీర్,కుతాది కృష్ణా,అనిల్ రెడ్డి,జ్ఞానేశ్వర్,కృష్ణా బాబు, సుందర్రాజు, అశోక్, ప్రభాకరరెడ్డి ఆంజనేయులు, నాగార్జున,సింహాచలం,వెంకటేష్,రాఘవేంద్ర,షుకూర్,పురుషోత్తం,నవీన్, శ్రీకాంత్, విజయలక్ష్మి,షాబుద్దీన్, దీప్రాజ్,రమణ,అజయ్,ఇతర కార్యవర్గ సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పైల్స్ సమస్యను తగ్గించే.. సహజసిద్ధమైన చిట్కాలు..

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 27.24.
మరి ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!




1.ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని బిర్యానీ ఆకులు (బే లీవ్స్), 3 వెల్లుల్లి రెబ్బలు వేయాలి. అనంతరం ఆ నీటిని 10 నిమిషాల పాటు బాగా మరిగించాలి. మిశ్రమం మరిగాక దాన్ని చల్లార్చి సమస్య ఉన్న ప్రదేశంలో రాయాలి. ఇలా రోజుకు 3 సార్లు చేస్తే పైల్స్ సమస్య తగ్గుతుంది.

2.కమోమిల్ (తెల్ల చామంతి) పువ్వు తీసుకుని దాన్ని నీటిలో వేసి డికాక్షన్ కాయాలి. ఆ డికాక్షన్‌ను చల్లార్చి సమస్య ఉన్న ప్రదేశంలో రాస్తే ఉపశమనం కలుగుతుంది.

3.చిన్న గ్లాస్‌లో కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని అందులో కొన్ని కాటన్ బాల్స్ వేసి నానబెట్టాలి. కొద్ది సేపు ఆగాక వాటిని తీసి సమస్య ఉన్న ప్రదేశంలో రాయాలి. దీంతో పైల్స్ నుంచి ఉపశమనం కలుగుతుంది.

4.కలబంద గుజ్జును పైల్స్‌పై అప్లై చేస్తే సమస్య నుంచి బయట పడవచ్చు.

5.ఒక నిమ్మకాయను పూర్తిగా పిండి అందులో కొద్దిగా అల్లం రసం, తేనె కలిపి ఆ మిశ్రమాన్ని పైల్స్‌పై రాస్తే సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

6.కొద్దిగా ఆలివ్ ఆయిల్‌ను ఒక గిన్నెలో తీసుకుని అందులో కాటన్ బాల్స్ ముంచి సమస్య ఉన్న ప్రదేశంలో రాయాలి. దీంతో పైల్స్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

మీ ఆయుర్వేద వైద్యులు,
డాక్టర్. శివశంకర్
8978621320

## బిజెపి బిఆర్ఎస్ కుమ్మక్కు తోనే కవితకు బెయిల్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 27:

కేటీఆర్, హరీష్ రావు బిజెపి నేతల చుట్టూ తిరిగి కవితకు బెయిల్ తెప్పించు కున్నారని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఆరోపించారు. బిజెపి ,బీఆర్ఎస్ కుమ్మక్కు వల్లే ఇది సాధ్యమైందన్నారు ఈ బెయిల్ తో బిజెపిలో బిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలైందని దీన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. అధికార పార్టీ కాంగ్రెస్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకే బిజెపి, బీఆర్ఎస్ ఒకటవుతున్నాయని ఆయన మండిపడ్డారు. ఏది ఏమైనప్పటికీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని, బిఆర్ఎస్,బిజెపిని ప్రజలు నమ్మేసి తెలువలేరని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు.

## లిక్కర్ స్కాం కేసులో కవితకు బెయిల్ ఊహించిందే

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఊహించిందేనని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే కవితకు బెయిల్ వచ్చిందన్నారు.హరీశ్ రావు, కేటీఆర్ ఢిల్లీలో బీజేపీ నేతల ఇళ్ల చుట్టూ తిరిగి వాళ్ల కాళ్ళ మీద పడి కవితకు బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. మొన్నటి వరకు చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్ ను దెబ్బతీయాలని చూశారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ దాసోహం అయ్యిందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు బయట పడ్డాయి..ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బీజేపీలో బిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలు అవుతుందన్నారు. ఇంకా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఒక్కటే మిగిలిందన్నారు.



## అంగన్వాడి సెంటర్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి) షేక్ షాకీర్

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పంగవానికుంట అంగన్వాడి సెంటర్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు మరియు గోపికమ్మ వేషాధారణలో అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ యన్ మంగమ్మ , హెల్పర్ సి హెచ్ రమణమ్మ, మరియు ఆశా వర్కర్ పి వెంకటమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.
మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 27 :



మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో మొనగారి మల్లేశా ఆకస్మాత్తుగా చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ బిజీయార్ యువసేన సంఘం తరపున 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి 5,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఇకపై మేము ఉన్నాము అని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బలవంత్ రెడ్డి,పిల్లుట్ల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాఘవ రెడ్డి,బెస్త కిష్టయ్య,గుర్రాల నెల్లూరు, కుమ్మరి నాగరాజు,బుర్ర మురళి గౌడ్,పెద్దపల్లి సతీష్, దినేష్ రెడ్డి, గొల్ల స్వామి, దాసరి కృష్ణ,గాండ్ల ఆంజనేయులు, గుర్రాల బాలేష్, బుర్ర వినయ్,పిల్లి సాయిబాబా మరియు తదితరులు పాల్గొన్నారు.

## కల్వల ప్రాజెక్టు మరమ్మత్తులు పూర్తి చేసే భాధ్యత కాంగ్రెస్ పార్టీది..

రాజకీయ కోణంలో కాకుండా రైతుల గురించి ఆలోచిస్తాం.
రైతులకు న్యాయం చేసేలా కృషీ చేస్తా.
ఆందోళన వద్దు-ఆదుకునే భాధ్యత నాది.
కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్.
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

కల్వల ప్రాజక్టు కింద ఉన్న రైతులకు న్యాయం జరిగేలా,త్వరలోనే నిర్మాణ పనులు జరిగేలా చూస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.రాజకీయ కోణంలో కాకుండా రైతులకు ఉపయోగపడే ప్రాజక్టుపరంగా మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామని,రైతుల విషయంలో రాజకీయం చేయొద్దని అన్నారు.భారీ వర్షాలకు,వరదలకు ప్రాజెక్టు డ్యామేజ్ అయినప్పుడు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వం వారు అప్పుడే మరమ్మత్తులు చేపట్టి ఉంటే ఇప్పటికీ కల్వల ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఉపయోగపడేదని అన్నారు.ప్రాజక్టు కింద రైతులు,ఇతర జీవనవిధానం పై ఆధారపడి బ్రతికే వారు ఎవరు అధైర్యపడొద్దని సంభందిత అధికారులతో మాట్లాడి ప్రాజక్టు సందర్శించి,మరమ్మత్తు పనులు పూర్తి చేస్తానని అన్నారు.రానున్న రెండు,మూడు రోజుల్లో ప్రాజెక్ట్ సందర్శించి పూర్తి వివరాలు అధికారుల ద్వారా అంచనావేసి మరమ్మత్తులు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.



# డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు

డ్రగ్స్ అలవాటుతో మీ జీవితాలు నాశనం అవుతాయి.
సైబర్ మోసాలపై మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించండి.
మంచి భవిష్యత్తు కొరకు  మంచి మార్గాన్ని ఎంచుకోండి.
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



విద్యార్థి దశ నుండే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సమయంలోనే మీరు తీసుకునే నిర్ణయం మీ జీవితాలను మలుపు తిప్పుతుందని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో డ్రగ్స్, సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలోనే ప్రతి ఒక్క యువకుడు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని మీరు వేసే అడుగు మీ జీవితాన్ని మార్పు చేస్తుందని ఇది గమనించి బంగారు భవిష్యత్తు కొరకు మంచి పునాది నిర్మించుకొని జీవితంలో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ మనిషిని మృగాన్ని చేస్తాయని మొదట హాయిగానే ఉంటుందని ఆ తర్వాతే పతనం ప్రారంభమవుతుందని డ్రగ్స్ కు బానిస అయితే మీరు నాశనం అవడమే కాకుండా మీ కుటుంబాన్ని కూడా నాశనం చేసినవారు అవుతారని ఏసీపి విద్యార్థులకు తెలిపారు. సమాజంలో రోజు రోజుకు జరుగుతున్న సైబర్ మోసాలను మీరు చూస్తున్నారు అని సైబర్ కేటుగాళ్లకు మహా మేధావులే బలైపోతున్నారని అలాంటిది కేవలం వ్యవసాయం మీద ఆధారపడి జీవించే ఒక రైతు మోసపోవడం పెద్ద సమస్య కాదని ఆయన అన్నారు. మీరంతా కూడా రైతు నేపథ్యం ఉన్న కుటుంబం నుంచే వచ్చిన విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని మీరందరూ కూడా మీ తల్లిదండ్రులకు సైబర్ నేరాల పట్ల జరుగుతున్న మోసాలను వివరించి చెప్పాలని వారికి సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను బ్యాంకు అకౌంటు అకౌంట్ ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను బ్యాంకు అకౌంట్ ద్వారా అందచేస్తారని వారి ఖాతాలో డబ్బు జమ కాగానే కేటుగాళ్లు వల పన్నుతారని రైతును మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తారని వాటికి మీ తల్లిదండ్రులు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా మీరు జాగ్రత్తగా చూసుకోవాలని వారికి తెలిపారు. ముఖ్యంగా మనిషి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగం అయిపోయిందని దానిని మంచికి వినియోగించుకుంటే నష్టం లేదని అనవసరమైన యాప్స్ డౌన్లోడ్ చేసుకొని జీవితాలు నాశనం చేసుకోవద్దని ఇప్పటికే ఎంతోమంది ఆన్లైన్ గేమింగ్ ద్వారా లక్షల రూపాయలు అప్పులు చేసి ప్రాణాలు తీసుకున్నా ఘటనలు మనం ప్రతిరోజు చూస్తున్నామని మీరు కూడా అలాంటి వాటి ఉచ్చులో పడకూడదని వారికి తెలిపారు. మీ నడవడిక మంచిగా ఉంటే మీ కుటుంబ బాగుంటుందని మీపై నమ్మకం పెట్టుకున్న మీ తల్లిదండ్రులను ఎలా రక్షించుకుంటారో అది మీ మీదనే ఆధారపడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వర గంటి రవి ఎస్సై టి వివేక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు చాణిక్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దబ్బేట రవీందర్  పలువురు పోలీస్ సిబ్బంది సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సర్వోన్నత న్యాయస్థానం బెయిలు మంజూరు..

కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. ఆగస్టు. 27.24.



మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది.. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై జస్టిస్ బీ.ఆర్. గవాయ్, జస్టిస్ విశ్వనాథన్ తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహతీ, ఈడీ తరఫున ఏఎస్ఓ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం కవితకు బెయిల్ మంజూరు చేసింది..

## పేదప్రజల కష్టాలు తెలుసుకోవడానికి ట్రాక్టర్ మీద బయలు దేరిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే.

కామారెడ్డి /ఎల్లారెడ్డి.ప్రజాగొంతుక ప్రతినిధి. ఆగస్టు. 27.24.
ఎల్లారెడ్డి నియోజకవర్గం



ఆయన ఆశయం మహోన్నతమైనది.. ఒక్కసారి డిసైడ్ అయిండంటే ఏ అవరోధం అతనని ఆపలేదు. కారు దిగకుండా నాలుగు అడుగులు నడవని నాయకులను చూశాం.. ఫోటోలకు ఫోజులు ఇచ్చినోళ్లను చూశాం వారిది పదవి కాంక్ష.. ఇదిగో ఈ ఫోటో చూస్తే అర్థం అవుతుంది ఆయన ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధత.. విస్తారమైన వర్షానికి బురదమయమై వెళ్లకుండా మారని అతను అక్కడ ఆగలేదు... ట్రాక్టరు ఎక్కి తను అనుకున్న చోటుకు చేరి పరిశీలించారు... ఉదయం మొదలైతే రాత్రి వరకు అలుపులేని ఆయన పర్యటన . ఓ వైపు అభివృద్ధి కోసం ప్రణాళికలు..ప్రారంభాలు. మరోవైపు ఆవేదనలతో నిండిన గుండెలను ఆత్మీయంగా పలకరిస్తూ... ఓ మహర్షిలా మారారు మన ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు.. ప్రజాసేవ కోసం తపన పడే నాయకుడా.. మీకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు.. ఎల్లారెడ్డి గడ్డ మీ పలకరింపు కోసం.. మీ అడుగుల కోసం ఆరాటపడుతూనే ఉంటది.. జననేతకు కృతజ్ఞతలు..

# హైడ్రా కు మా పూర్తి

మద్దతు. ఎన్. హేచ్. ఆర్. సి.
కామారెడ్డిజిల్లా అధ్యక్షులు మర్రి మహిపాల్.జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు సంఘీ భావం కార్యక్రమం.
కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. అగస్టు. 27.24.





హైడ్రా ను అన్ని జిల్లాలకు, మండలాలకు, గ్రామాలకు విస్తరింపజేయాలి –హైడ్రా ను ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి.కి మరియు, హైడ్రా కమిషనర్ గా వ్యవహరిస్తున్న శ్రీ ఏ. వి రంగనాథ్ కు ప్రతేక ధన్యవాదాలు – తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈ పద్ధతిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లలాకు, మండలాలకు, గ్రామాలకు కూడా విస్తరంప చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందివ్వడం జరిగింది... హైడ్రా కార్యక్రమంలో పాల్గొన్నవారు..

కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్. విజయ్ భాస్కరరావు, బురిగారి నర్సింలు, కన్వీనర్ రవీందర్ రెడ్డి .1) బిక్నూర్  అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు సందీప్,2) బిబిపేట్ అధ్యక్షులు సాయికుమార్, డైరెక్టర్ గంగరాజు,3) మాచారెడ్డి అధ్యక్షులు భరత్, ఉపాధ్యక్షులు నర్సింలు,4) రాజంపేట్ అధ్యక్షులు శ్రీకాంత్.

ఎన్. హేచ్. ఆర్. సి సభ్యులు.... గొల్లపల్లి అనిల్ కుమార్,సంతోష్ మెజీషియన్, పూస నరసింహులు, జోగు శివరాజు

## విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవాలి: కామారెడ్డి జిల్లా కలెక్టర్

ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి. ఆగస్టు. 27.24.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఇష్టపడి పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో నిలువాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం సదాశివనగర్ ఆదర్శ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యను చదవాలని సూచించారు. హాస్టల్ లో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పాఠశాలలో నడుస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సదాశివ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బీసీ వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వార్డెన్ ను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్, తాసిల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్, ఎం ఈ ఓ యోసేఫ్, వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు భానుమతి,రాజశేఖర్, లింగమయ్య పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

వలిగొండ ఆగస్టు 27 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భువనగిరి నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జోగు అంజయ్య ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని అలాంటి వారిని గుర్తించి ఆదుకోవాలని అన్నారు తెలంగాణ సమరయోధులుగా. గుర్తింపు కార్డులు ఇచ్చి. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఆదుకొని ప్రభుత్వం మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు

# అప రిశుభ్రతే

## అంటువ్యాధులకు నివారణ

ప్రజా  గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అపరిశుభ్రత మూలంగానే అంటువ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని ఎంపీడీవో గడ్డం దయాకర్ అన్నారు మండలంలోని చిన్న కోర్పోల్ గ్రామంలోని పంతులు తండాలో ఓ వివాహిత మహిళ అనారోగ్యంతో మృతి చందనంతో ఈ మేరకు అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారిణి అర్చన తెలిపారు అలాగే పంతులు తండాతోపాటు బొల్లి కొండ గ్రామంలో ఒకరికి డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కావడంతో దోమల మందు పిచికారి చేయడం జరిగిందన్నారు కాగా ఎంపీడీవో దయాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని తండాలు గ్రామంలోని పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు కొద్దిపాటి జ్వరం వచ్చిన వెంటనే ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు అలాగే వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ రోజువారి ఫీవర్ సర్వే చేపడుతూ రోగులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు కాగా 98 మందిని పరీక్షించి మందులు పంపించేసామని అలాగే 11 మంది జ్వరంతో బాధపడుతుండగా రక్తపుత నమూన పరీక్షలు చేశామని వైద్యాధికారిని తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ మలేరియా అధికారి , నంద, సూపర్వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శిలు, సురేష్ పెంటయ్య, వైద్య సిబ్బంది, పద్మ ,సుజాత ప్రవళిక, పంచాయతీ సిబ్బంది, రాజు, ఆశ ,కార్యకర్తలు, కవిత, కళ్యాణి ,తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీ రాని వ్యవసాయ దారులనుండి వివరాలు సేకరించాలి. జిల్లా కలెక్టర్ ఆశీష్.




ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. సదశివానగర్



సదాశివ నగర్: ఆగస్టు 27 రుణమాఫీ రాని రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల వివరాలను సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సదాశివనగర్ రైతు వేదికలో మంగళవారం రుణమాఫీ రాని రైతుల వివరాలను సేకరిస్తున్న వ్యవసాయ అధికారులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ అందే విధంగా జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ను ఆదేశించారు. రేషన్ కార్డు లేని రైతుల వివరాలు యాప్ వచ్చిన తర్వాత నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, ఏఈఓ కవిత,  అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత.



ప్యాడ్స్,  బ్యాగ్స్, బుక్స్, అందజేత.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 27:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అక్షయ పౌండేషన్ ఆధ్వర్యంలో బుక్స్, ప్యాడ్స్, బ్యాగ్స్  పంపిణీ చేయడం జరిగింది.  అక్షయ ఫౌండేషన్ పేద ప్రజల, యొక్క కష్టాలను  తీర్చడానికి ఏర్పాటు అయినటువంటి  ఫౌండేషన్, బర్త్డేలు, మ్యారేజ్ డేల సందర్భంగా వివిధ శుభకార్యాలు చేసుకునేవారు అక్షయ ఫౌండేషన్ కు విరాళంగా ఆర్థిక సహాయం చేసినటువంటి డబ్బులతో పేద ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే అక్షయ ఫౌండేషన్ ద్వారా వారికి భోజనాన్ని అందివ్వడం జరుగుతుంది. అక్షయ పౌండేషన్ నిర్వాహకులు చిన్న యాదవ్, కుమ్మరి మహేష్, బొట్టు ప్రవీణ్, భాను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైడ్రాను జిల్లా వ్యాప్తంగా విస్తరించాలి

ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా ప్రధాన కార్యదర్శి: శ్రీపతి రాములు
ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం / నస్పూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చేపట్టిన విధంగా హైడ్రా కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీపతి రాములు అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ ఏవో రాజేశ్వర్ రావు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ భూముల్లో కబ్జాదారులు పాగా వేసుకున్నారని, చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురయ్యాయని ఆయన తెలిపారు. జిల్లాలో హైడ్రాను కొనసాగించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, క్యాతం రాజేష్, ఉప్పులేటి రవి, తలారి సమ్మయ్య, కుమ్మరి సతీష్, గురునాథం నరేందర్ గౌడ్, ఆవుల శ్రీధర్, దాసరి నరేందర్, కలవేన స్వామి తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రైతు రుణాలను మాఫీ చేయాలి

అఖిల భారత రైతు సంఘ డిమాండ్
ప్రజా గొంతుక ఆగస్టు 27 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి మండలంలోని రైతు వేదిక దగ్గర మండల వ్యవసాయ అధికారి కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు ఎస్కె ఉమర్ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ.రాష్ట్రం లో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీల ను అమలు చేయాలని.అలాగే రైతుల రుణాలు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు లలో సొసైటీలలో రుణాలు మొత్తాన్ని మాఫీ చేయాలని మండల వ్యవసాయ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందనీ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు తీసుకున్న రుణాలను వెంటనే మాఫీ చేయాలని రైతుల పాత రుణాలను రద్దుచేసి కొత్త రుణాలను ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వం వెంటనే అన్ని రకాల వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామని,ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ఆదినారాయణ వంక సురేష్ వెంకటేశ్వర్లు మారుతి రాఘవులు ముదిగొండ మల్లయ్య నాగరాజు లక్ష్మి నర్సక్క విజయమ్మ ఆరోతక్క లలితక్క రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ మోడల్ స్కూల్ ను సందర్శించిన ఎమ్మెల్యే: ప్రేమ్ సాగర్ రావు

రెబ్బెనపల్లిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థల పరిశీలన
లక్షట్ పేట మున్సిపాలిటీలో ప్రభుత్వ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ ప్రభుత్వ హాస్పటల్ భవన నిర్మాణములను పరిశీలించిన ఎమ్మెల్యే: ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం / లక్షట్ పేట్, దండేపల్లి

దండేపల్లి మండలంలోని లింగాపూర్ మోడల్ స్కూల్ ను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.. అడిషనల్ కలెక్టర్, డి ఈ ఓ, ఆర్ డి ఓ, డి ఎం హెచ్ ఓ మరియు సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం అధికారులతో, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, దండేపల్లి నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం దండేపల్లి మండలంలోని రెబ్బన్ పల్లి గ్రామ శివారంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నూతన భవన నిర్మాణం కోసం స్థలాన్ని అడిషనల్ కలెక్టర్, ఆర్ డి ఓ మరియు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. లక్షెటిపేట్ మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ స్కూల్, జూనియర్ కాలేజి మరియు ప్రభుత్వ హాస్పిటల్ భవన పనులను పరిశీలించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో పాటు అడిషనల్ కలెక్టర్, ఆర్ డి ఓ మరియు సంబంధిత అధికారులు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







# అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో మహిళల రక్షణ పై అవగాహన సదస్సు

శ్రీరాంపూర్ మహిళలు విద్యార్థులు రక్షణ పై అవగాహన కలిగి ఉండాలి
శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, షీ టీం ఎస్సై హైమ
ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం /నస్పూర్ :





అఖిల భారత విద్యార్థి బ్లాక్( ఏ ఐ ఎస్ బి) జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని విశ్వశాంతి హై స్కూల్ నందు విద్యార్థులకు మరియు సిబ్బందికి మహిళలు మరియు పిల్లల పై జరుగుతున్న లైంగిక నేరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్, షీ టీం ఎస్సై హైమ పాల్గొని మాట్లాడారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళలు, పిల్లల రక్షణ మరియు భద్రత, షీ టీమ్స్, భరోసా సెంటర్ పనిచేస్తున్నాయని తెలిపారు. ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ /టి సేఫ్ అప్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలు, మహిళలను ఇబ్బందులకు గురి చేసే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. షి టీమ్, పోలీస్ శాఖల అవగాహనా కార్యక్రమాల ద్వారా స్కూలు మరియు కాలేజీ విద్యార్థులకు ఏదైనా సమస్య ఉంటే డయల్ 100 కాల్ చేయాలని, స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లైంగికంగా వేధించటం, వెంటపడటము ఇటువంటి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైంగిక వేధిస్తే ఎవరైనా భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కొత్త వారిని గుడ్డిగా నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 1930, టీ- సేఫ్ అప్లికేషన్ అవగాహన కల్పించారు. మహిళలు మరియు బాలికలను ఎవరైనా వేధిస్తే రామగుండం షి టీమ్ నంబర్ 6303923700 కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళల గురించి ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది, భరోసా సెంటర్ సిబ్బంది, ఎ ఐ.యస్.బి జిల్లా నాయకుల అనిల్ కుమార్, కుతుబ్ హెడ్మాస్టర్జ, హేద బేగం, కరస్పాండెంట్ రమేష్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బంజారా అభివృద్ధికి కృషి చేస్తా.. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్.



ప్రజా గొంతుక న్యూస్ జనగామ// జనగామ జిల్లా కేంద్రంలోని కెమిస్ట్రీ భవన్ లో సేవాలాల్ సేన ప్రమాణస్వీకారం సన్మాన మహోత్సవ సంకల్ప సభ సేవాలాల్ సేన యావస్థాపక ప్రణాళిక త్రి సభ్య కమిటీ చైర్మన్ ధారవత్ ప్రేమ్ చంద్ నాయక్ గారి ఆధ్వర్యంలో జరిగింది, ఈ యొక్క సభలో తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు మరియు జాతీయ అధ్యక్షుడు తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనుబంధ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆలాగే తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాల అధ్యక్షులు అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా వారిని సన్మానించారు ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాం బాబు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన రాష్ట్ర%శీ% లోని గిరిజన జాతి కి చిన్న సమస్య వచ్చినా వారి వెంట సేవాలాల్ సేన ఉంటుంది అని బంజారా జాతి ప్రయోజనాల కోసము సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహహిస్తామని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 9 నేలలు గడుస్తున్నా ఇంత వరకు గిరిజన సంక్షేమ శాఖ కి మంత్రి ని నియమించకపోవటం గిరిజన జాతికి అవమానకారం అన్ని వెంటనే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ని నియమించాలని డిమాండ్ చేశారు అలాగే తండా బోర్డు ఏర్పాటు చేయాలని సేవాలాల్ మహరాజ్ జయంతి నిర్వహణ నిదులు విడుదల చేయాలని మరియు రాష్ట్రలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల్లో గిరిజన బ్యాక్ లక్ పోస్టులు మంజూరు చేయాలని రాష్ట్రంలో పూర్తి స్థాయిలో ఒక దరఖాస్తు కూడా పెండింగ్ లో లేకుండా పోడు పట్టాలు ఇవ్వాలని గోర్ భాషని 8వ షెడ్యూల్ లో చేర్చాలని కోరారు సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రాజాధికారం సాధిస్తామని తెలిపారు అలాగే ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా %శ్రీఖఇఝఖ% నాయక్ ని, సేవలాల్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి గా హథీరాం నాయక్ ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు భూక్య చిన్న బాబు నాయక్, త్రి సభ్య కమిటీ సభ్యులు ప్రొఫెసర్ జతోత్ రాజారాం నాయక్,తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి ముడవత్ కృష్ణ నాయక్, గౌరవ అధ్యక్షుడు ముడవత్ బాలాజీ నాయక్, సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ నాయక్ , ప్రత్యేక అధితులు గా ఆలిండియా బంజారా సంఘం భూక్య వాసు నాయక్ , బంజార నాయకులు మూడ్ లక్మన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును అందుకున్న జయకృష్ణ

తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో చదివి, దేశాస్థాయి యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ లో సత్తా చాటిన గడ్డమిది.జయకృష్ణ
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 27 చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం మండలంతుమ్మలూరు గ్రామ యువకెరటం గడ్డమిది.జయకృష్ణ, 2024 సంవత్సరానికి యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్ ఎగ్జామ్ రాసి ఉత్తమ ప్రతిభ కనబరిచి మన తెలంగాణ రాష్ట్రం నుండి సెలెక్ట్ అయినా అతి కొద్దిమందిలో తుమ్మలూరు గ్రామానికి చెందిన జయ కృష్ణ కూడా ఉండటం నిజంగా గర్వించదగ్గ విషయం. మన తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా భారత దేశం మొత్తం నుండి 13.40 లక్షల మంది వరకు విద్యార్థులు యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ రాయగా అందులో నుండి కేవలం 14,625 మంది వరకు విద్యార్థులు క్వాలిఫై అవ్వడం జరిగింది. మన తెలంగాణ రాష్ట్రం నుండి కేవలం వందల మంది విద్యార్థులు మాత్రమే ఉత్తిర్ణిలు అవ్వడం జరిగింది. రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే అత్యునత, ప్రతిష్టాత్మకమైన ఎగ్జామ్ ఈ యూపీఎస్సీ సివిల్స్ ఎగ్జామ్. అలాంటి అత్యున్నతమైన ఎగ్జామ్ లో మహేశ్వరం మండలంలోని, తుమ్మలూరు గ్రామానికి చెందిన జయ కృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరచి నేటి గ్రామీణ యువతకి ఆదర్శంగా నిలిచాడు తుమ్మలూరు గ్రామ వాస్తవ్యుడు గడ్డమిది.నారాయణ మనవడు, గడ్డమిది.యాదయ్య కుమారుడు అయినటువంటి గడ్డమిది.జయకృష్ణ గ్రామంలోని ఎంతోమంది యువతకి స్ఫూర్తి దాయకంగా నిలిచాడు... జయకృష్ణ తల్లితండ్రులు యాదయ్య, ఐలమ్మ పూర్తిగా నిరక్ష్యరాస్యులు, రోజు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తూన్నా కుటుంబంలో పుట్టిన జయకృష్ణ... కష్టపడి చదువుతూ, పట్టుదలతో ఉన్నత లక్ష్యలతో ముందుకు సాగుతున్నాడు. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ లో ఉత్తిర్ణిత సాధించిన విద్యార్థులకు, మెయిన్ ఎగ్జామ్స్ కి ప్రేపరేషన్ కోసం ప్రోత్సాహకంగా ఉండేలాగా తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థ ఒక సామజిక బాధ్యతగా ఆర్థిక సహాయం చేయటం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పేరుతో లక్ష రూపాయల చెక్కులని విజేతలకు అందజేయడం జరిగింది.తుమ్మలూరు వాసి జయకృష్ణ కూడా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కుని అందుకోవడం జరిగింది.-సామజిక సేవలో జయకృష్ణ...తుమ్మలూరు గ్రామంలోని విద్యార్థులు, యువత బాగా చదివి మంచి ఉన్నత స్థానాలకి ఎదగాలని, గ్రామ యువకుడు కటికల.యాదగిరి చేస్తున్న వివిధ సామజిక సేవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, విద్యార్థులని మోటివేట్ చేయటంలో కూడా జయకృష్ణ ముందుండి సహకరిస్తూ తన జ్ఞానాన్ని విద్యార్థులతో పంచుకోవటం జరిగిందన్నారు.జయకృష్ణ ఐఏఎస్ ఆఫీసర్ అవ్వడానికి ఇంకా ఒక్క అడుగు దూరంలో ఉన్నాడని, యూపీఎస్సీ ఫైనల్ ఎగ్జామ్ లో కూడా గ్రామంలోని అందరి ఆశీస్సులు, అభినందనలతో పాటు ఆ భగవంతుడు ఆశీర్వదాలు కూడా పొందుతూ మంచి ప్రతిభ కనబరుస్తూ తుమ్మలూరు గ్రామం నుండి మొట్టమొదటి కలెక్టర్ గా ఎంపిక అవుతాడని తుమ్మలూరు వాసులు అశభావం వ్యక్తం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కటికెల.యాదగిరి, రాజమోని.శ్రీశైలం, లింగారెడ్డి, చోటు, కార్తీక్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి మరియు ఇతర గ్రామ యువకులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఈజీఎస్ సోషల్ ఆడిట్ కార్యక్రమం




వలిగొండ ఆగస్టు 27 ప్రజా గొంతుక .ప్రతినిధి.

వలిగొండ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల నివేదికలు పరిశీలించినది ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి. జగన్నాధ రావు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి . జి సురేష్. జిల్లా విజిలెన్స్ అధికారి ఎం ఉపేందర్ రెడ్డి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి జితేందర్ రెడ్డి. ఎంపీవో కేదార్ నాథ్. ఏపీవో. స్టేట్ రిసోర్స్. పర్సన్ .పంచాయతీ కార్యదర్శులు. ఈసీ .టిఏ .మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు. తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

ఏఐటియూసి, ఐ ఎన్ టియూసి నాటకాలు సాగవు
లాభాల వాటా ప్రకటించి, 35% చెల్లించాలి
టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ.




ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) ఆగస్టు 27/ భద్రాద్రి కొత్తగూడెం సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘాన్ని ఎన్నుకోవడానికి రూపొందించిన నిబంధనావళి ప్రకారం మళ్లీ ఎన్నికలను నిర్వహించాల్సిందేనని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి లో జరిగిన జరిగిన కార్మిక సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు జరిగిన 45 రోజుల లోగా గెలిచిన సంఘానికి అధికారిక గుర్తింపు పత్రం జారీ చేయాలని, లేనియెడల గతంలో గెలిచిన సంఘం తోనే సంప్రదింపులు జరపాలని ఆయన వెల్లడించారు. సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాల పేరిట ఏఐటియుసి,ఐ ఎన్ టి యు సి జోరుగా పైరవీలకు పాల్పడుతున్నాయని ఆయన ఆరోపించారు.కార్మిక సమస్యలను యాజమాన్యం వద్ద లేవనెత్తి,వాటిని పరిష్కరించడానికి ముందుకు రావడం లేదని,ఇందుకు గుర్తింపు పత్రం ఇవ్వలేదని సాకును చూపటం శోచనీయమని అన్నారు. అధికారాన్ని అనుభవిస్తూ సింగరేణి కార్మికులను, చట్టాన్ని ఏఐటియుసి,ఐఎన్టియుసి సంఘాలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. సింగరేణి కార్మికులు తమ రక్తం చిందించి సాధించిన వార్షిక లాభాలను తక్షణమే ప్రకటించాలని, 35% లాభాల వాటాను కార్మికులకు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం రక్షణ చర్యలను మెరుగుపరచడంలో యాజమాన్యం ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. సిబిఎస్ఈ సిలబస్ ప్రవేశపెడుతున్నామని జోరుగా ప్రచారం చేసి ఆచరణలో దాని ఊసే లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ లో క్యాత్ లాబ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేశారు. క్యాత్ ల్యాబ్ పనులు వేగంగా కొనసాగడం లేదని పేర్కొన్నారు. సింగరేణి దావఖానాలు సమస్యలకు నిలయంగా మారాయని పేర్కొన్నారు. కనీసం రోగులకు సెలైన్ బాటిల్ ఎక్కించడానికి అవసరమైన స్టాండ్లు కూడా లేవని ఆయన ఆవేదన చెందారు. భూపాల్ పల్లి ఆసుపత్రిలో సిటీ స్కాన్, ఎం ఆర్ ఐ, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పి ఆపరేటర్ల ప్రమోషన్లను తక్షణమే పాత డేట్ తో ఇవ్వాలని, ప్రమోషన్లలో జరిగిన అన్యాయాలను సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ విభాగాలను పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. కార్మికులు చేసిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, ఖచ్చితమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. ఇటీవల కాలంలో గని ప్రమాదాలు పెరిగిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు శాస్త్రీయ అధ్యయనం జరపాలని, రక్షణ విభాగాన్ని పటిష్టపరచాలని, శిక్షణ తరగతులు విస్తృతంగా నిర్వహించాలని, ప్రమాదాల నివారణకు సీనియర్ కార్మికులు, కార్మిక నాయకులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బలోపేతానికి తీసుకోవలసిన చర్యలు, అవలంబించాల్సిన వ్యూహంపై సమావేశం కీలకమైన నిర్ణయాలను తీసుకున్నదని ఆయన వివరించారు. కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేయాలని, కలిసి వచ్చే సంఘాలను కలుపుకుని ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కార్మిక సంఘం దైనదిన కార్యకలాపాల నిర్వహణకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కే సురేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య ఉపాధ్యక్షులు ఎన్. సదానందం జే. రవీందర్, పూసల వీరభద్రం బడికల సంపత్ కుమార్, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి డి మంగిలాల్, 11 డివిజన్ల ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య, మల్రాజు శ్రీనివాసరావు, మేడిపల్లి సంపత్ కుమార్, పిట్టం లక్ష్మణ్,వద్దేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, నాగెల్లి వెంకటేశ్వర్లు, జాఫర్ హుస్సేన్, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## " హైడ్రా" అన్ని జిల్లాల వ్యాప్తంగా కొనసాగాలి

మానవ హక్కుల కమిటీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బాల్నే జగన్మోహన్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 27/08



"హైడ్రా "తెలంగాణ రాష్ట్ర అన్ని జిల్లా లో అమలు చేయాలని హన్మకొండ జిల్లా రెవిన్యూ అధికారి కి వినతి పత్రం అందజేసిన జాతీయ మానవ హక్కుల కమిటీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బాల్నే జగన్మోహన్. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలు, చెరువులు, కుంటలు అక్రమ నిర్మాణాల వంటి సమస్యలను తీర్చడంలో హైడ్రా కార్యక్రమం చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నందున ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "హైడ్రా" రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ మానవ హక్కుల స్టేట్ సెక్రటరీ బాల్నే లక్ష్మి, కన్వీనర్ కిసరి ఇందిర పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి...

శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలి
పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




మతసామరస్యం సోదర భావంతో పండుగల జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,ఐజి అన్నారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్- ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4253 లో మంచిర్యాల జోన్ పరిధిలో -1981, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2272 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు.24ల7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు.తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని,నిజామా ,అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ హెచ్చరించారు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి అధికారులను ఆదేశించారు.గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్ మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్ పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిఐలు ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అమ్మవారి తాంబూలం

భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం
ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



మండలంలో ప్రసిద్ధిగాంచిన దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఆలయంలో శ్రావణమాసం ఆఖరి మంగళవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులతో ఆలయం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆలయ కమిటీ అధ్యక్షులు చుక్క గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, వెంకటాపురం వాస్తవ్యులు వేముల ప్రభాకర్ రావు వారి కుటుంబ సభ్యులు ఇచ్చినటువంటి పట్టు వస్త్రములతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా ప్రతి ఏటా శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారి సారే రూపేనా మహిళలకు తాంబూలం అందజేయడం ఆనవాయితీగా జరుగుతుంది. ఈ ఏడాది కూడా మహిళలకు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన పసుపు, కుంకుమ తో పాటుగా గాజులు, రవికల బట్టలతో కూడిన తాంబూలాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి దుమ్ముగూడెం మండలం నుంచే కాక, భద్రాచలం చర్ల మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి, వారి మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం 11 గంటల నుండి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్నం విజయవాడ వాస్తవ్యులు ఉదయ్ కిరణ్, వసంత దంపతులు ఇచ్చినటువంటి పట్టు వస్త్రములతో అమ్మవారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కీమ్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విడుదల.

సర్వోత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పుతో బెయిల్ మంజూరు.
కేంద్ర ప్రభుత్వ బిజెపి పార్టీ కేసులు పెట్టిన న్యాయమే గెలిచిందన్న
బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్.
కవిత విడుదలతో తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 27:



లిక్కర్ స్కాం కుంభకోణం కేసులో నిందితురాలిగా తిహార్ జైలులో ఉన్నటువంటి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కవిత దాఖలు చేసిన పిటిషన్ పై జస్టిస్ బి. ఆర్. గవాయ్, జస్టిస్ విశ్వనాథన్ తో కూడిన ధర్మాసనం న్యాయ విచారణ చేపట్టింది. కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహతి, ఈడి తరఫున ఏఎస్ఓ వాదనలు ప్రతి వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు న్యాయస్థానం కవితకు బెయిల్ మంజూరు చేసింది. కవితకు బెల్ మంజూరు రావడం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆనాడు కవిత అరెస్టు అక్రమంగా, అన్యాయంగా, కుట్రపూరితంగా అరెస్ట్ చేసిన నేపథ్యంలో మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు ఎన్ని అక్రమ కేసులతో కవితని అరెస్టు చేసినప్పటికీ, కవిత కడిగిన ఆణిముత్యంలో జైలు నుండి బయటకు వస్తుందని అన్నారు. అదే మాదిరిగా అన్న మాట ప్రకారం ఎమ్మెల్సీ కవితా బెయిల్ పై రావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు. జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తల పై అక్రమ కేసులను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తుందని, ఎన్ని అక్రమ కేసులతో జైలుకు పంపినప్పటికీ చివరిగా న్యాయం గెలిచిందని, బిజెపి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని కవిత బెయిల్ పై విడుదలతో రుజువైందని అన్నారు. రాబోవు రోజుల్లో మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేయడం జరిగింది. బిజెపి,కాంగ్రెస్ పార్టీ పార్టీలకు త్వరలోనే తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

## ఉద్యోగుల సమస్యలను తెలుసుకుంటున్న ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి (ఆగస్టు)) 27 /కొత్తగూడెం ఏరియాలోని ఎక్స్ప్లోరేషన్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యల పై ఐఎన్ టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, అక్కడున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు , ఎక్స్ప్లోరేషన్ డిపార్ట్మెంట్ లో ఉన్నటువంటి కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మంచినీటి కొరత, ఎక్కువ ఉండటంతో తాగడానికి నీరు లేక ఇబ్బంది పడుతున్నారు, కొత్తగూడెం నుండి జేవిఆర్ఓసి సత్తుపల్లి వరకు ఎక్స్ప్లోరేషన్ వ్యాన్లు ఎక్స్క్లూజివ్ ట్రాన్స్పోర్ట్ చేస్తూ ఉండడంతో రోడ్డు సరిగా లేక బురదమయం అవుతూ బురదలో కెళ్ళి రావాల్సి వస్తుంది. హెవీ వెహికల్స్ వస్తుండడంతో గుంతలు ఎక్కువ పడడంతో ఇబ్బంది కలుగుచున్నది, కావున ఉద్యోగులు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ను యాజమాన్యంతో మాట్లాడి రోడ్డు వేయించాల్సిందిగా విన్నవించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి కే.నటరాజ్, రాజ్ మహమ్మద్, శంభు కృష్ణారావు, బుద్ధరప్ లక్ష్మయ్య, నరేందర్, ఏం సంపత్ కుమార్, వెల్లాలాశంకర్ సకినాలసమ్మయ్య, సుద్దాల నర్సింగ్ ,నాయకులు కార్యకర్తలు మిత్రుడు శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారులి



## ఐటీడీఏ పరిధిలో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఐటీడీఏ పరిధిలో ఉన్న ఖాళీ ఉద్యోగాలను వలస లంబాడీలతో కాకుండా ఆదివాసి గిరిజనులతోనే భర్తీ చేయాలని ఏ ఎస్ పి భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సోందే మల్లు దొర డిమాండ్ చేశారు. మంగళవారం ఐటీడీఏ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ డీఎస్సీ ని ప్రకటించి అర్హులైన ఆదివాసీ నిరుద్యోగులకు మొదటి ప్రాధాన్యత కల్పించి, ఉద్యోగాలను భర్తీ చేయాలని, జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ చేయాలని కోరారు. అదేవిధంగా 2018లో ట్రైకర్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రుణాల కోసం ఎదురుచూస్తున్న ఆదివాసి నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని అధికారులను కోరారు. గెజిట్లో లేని వలస లంబాడాలను ఎస్టీ హెూదా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గత 22 ఏళ్ల నుండి భద్రాచలం ఐటిడిఏ నుండి ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయలేదని, ఇకనైనా అధికారులు స్పందించి ఐటీడీఏ పరిధిలోని ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని లేనియెడల త్వరలోనే ఆదివాసి గిరిజన నిరుద్యోగ యువతతో ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కారం గోపాల్ రావు, కూరం బొర్రయ్య, కారం సూరి, కాక రాంబాబు, కాక శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మైత్రితోనే ఎమ్మెల్సీ కవితకు బెయిల్

కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన నాటి వాస్తవాలను గుర్తు చేసిన కేఎల్ఆర్
భవిష్యత్తులో బీజేపీ ఒబీఆర్ఎస్ కూటమిగా ఎన్నికల్లో పోటీ
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 27 చిక్కిరి శ్రీకాంత్



భవిష్యత్ లో బీజేపీ ఒబీఆర్ఎస్ ఒక్కటిగా పోటీ చేసి కాంగ్రెస్ ను ఎదుర్కొనేందుకు సిద్ధం అవుతున్నాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు కేఎల్ఆర్. వాళ్ల లిక్కర్ అవినీతిని సమర్థంగా వాధించే సమర్థత ఈడీ, సీబీఐకి బీజేపీ కేంద్ర సర్కారు ఇవ్వలేదన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు కిచ్చెన్న కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని రాష్ట్రాల ప్రభుత్వాధినేతల అవినీతిపై ఎంక్వయిరీ జరుగుతుందని లక్ష్మారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అవినీతిలో బీజేపీకి భాగస్వామ్యం ఉందని ఆరోపించారు కేఎల్ఆర్.

# దేవాలయ భూములను కాపాడుకుందాం శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 27 చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గ ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్లోని కీల మైసమ్మ దేవాలయం వెనక భాగం లో ఉన్నటువంటి ఆలయ స్థలాన్ని మోటర్ గ్యారేజ్ గోదాం నిర్వహణకు ఈనెల 27న ఈరోజు వేలం నిర్వహించబడుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు...సుమారు 1000 గజాల కాలి స్థలంలో ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి మూడేళ్ల పరిమిత కాలం వ్యాపారం నిర్వహించడానికి లీజుకు ఇవ్వడానికి వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న స్థానిక బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ ఏఈఓ మురళీకృష్ణ కి వేలం నిర్ణయించవద్దు అని కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ బజార్ యాదవ్ తిరుపతయ్య తో కలసి అధికారులను కోరడం జరిగింది. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించి ఇట్టి వేలాన్ని రద్దు చేయడం జరిగింది. ఈ యొక్క మందిరానికి మంజూరైన డబ్బులతో ప్రహరీ గోడను నిర్మించాలని తెలిపారు దిరేజ్ రెడ్డి రాత్రి సమయంలో యువకులు ప్రహరీ గోడ లేకపోవడంతో ఆలయం చుట్టూ మద్యం సీసాలతో ఖాళీ స్థల ప్రాంగణంలో వస్తున్నారని అన్నారు కావున ఈ ఆలయ కాళీ స్థలాన్ని చుట్టూ వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు ముంత రాములు యాదవ్, బాణాల ప్రవీణ్ కుమార్, సిద్దు ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, వెంకట్ రెడ్డి, రవి, కిరణ్, పరమేష్, బడంగ్పేట్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాల్ల గూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి బీజేవైఎం నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న ఆర్యవైశ్యునికి ఐవిఎఫ్ ఆర్థిక సాయం

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట చంద్రగిరి నగర్ లో లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించుకుంటున్న సిద్దిపేట జిల్లా దుబ్బాక కు చెందిన నిజాంపేట్ నివాసి ఆర్యవైశ్య కుటుంబీకుడు శర్విరాల శ్రీనివాస్ కు ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అదేశాలమేరకు ఐవిఎఫ్ తెలంగాణ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తూ చేయూతనిచ్చారు. మంగళవారం సంస్థ సభ్యులు ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాసును పరామర్శించి సుమారు రూ.33,500/- నగదును అందజేస్తూ ధైర్యంగా ఉండాలంటూ సూచించారు. ఎలాంటి అవసరం ఉన్న సహాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కట్టా రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద అయిన శ్రీనివాస్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తుండగా గత కరోనాలో అతని భార్య లక్ష్మి మృతి చెందగా ఇద్దరు కుమార్తెలతో జీవిస్తున్న శ్రీనివాస్ కు లివర్ సంబంధించిన వ్యాధి సోకిందని విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తండ్రి మనోవేదనతో ఇటీవల మృతి చెందడం మరింత బాధాకరం అన్నారు. నిరుపేద అయిన శ్రీనివాస్ కు ఐవిఎఫ్ తోడ్పాటు అందించామన్నారు. కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెక్రటరీ మార్తా వీరేందర్ గుప్తా, ఐవిఫ్ జగద్గిరిగుట్ట యూత్ ప్రెసిడెంట్ కాపర్తి నాగరాజు గుప్తా, బీజ్జల ఉపేందర్ గుప్తా, యెల్లకొండ జయకుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్య పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో నిర్వహించిన వర్క్ షాప్ లో...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం పెంపుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం,హిందీ వంటి భాషలు, గణితం లోని ప్రాథమిక సామర్థ్యాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా భాషలలో రాయడం చదవడం లెక్కలు చేయడం ఇలాంటి కనీస సామర్థ్యాలు వారి తరగతి అనుకూలంగా చేకూరాలని, వీటి కోసం ప్రతి మండలం నుంచి నలుగురు ఉపాధ్యాయులను రిసోర్స్ పర్సన్ గా ఎంపిక చేసి నేడు శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలలో బహుళ తరగతి బహుళ స్థాయి విద్య బోధనను ఉపాధ్యాయులు అలవర్చుకోవాలని, పాఠశాలల్లోనే పాఠ్యాంశాలను ప్రణాళిక ప్రకారం విద్య బోధన చేస్తూ విద్యార్థులలో చదువుపై ఆసక్తి కలిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 30, 31 వ తేదీలలో నిర్వహించే కాంప్లెక్స్ శిక్షణ సమావేశాల్లో ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాల పెంపు కోసం పాటించాల్సిన విధివిధానాలపై అవసరమైన శిక్షణ అందించాలని, ప్రతి నెల కాంప్లెక్స్ వారీగా పురోగతిని సమీక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ చివరి నాటికి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల మొదటి దశ ధ్రువీకరణ పూర్తి చేయాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

జిల్లాలోని భూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల మొదటి దశ ధ్రువీకరణ ప్రక్రియ సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూ క్రమబద్ధీకరణ 2020 క్రింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మొదటి దశ దృవీకరణ ప్రక్రియ సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ క్రమబద్ధీకరణ దరఖాస్తులను మొదటి దశలో టౌన్ ప్లానింగ్ , రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి భూ క్రమబద్ధీకరణకు అర్హత గల దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి దశ ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. భూ క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులతో అధికారులు రెగ్యులర్ గా ఫోన్ ద్వారా ఫాలో అప్ చేస్తూ భూ క్రమబద్ధీకరణ రుసుము త్వరితగతిన చెల్లించేలా చూడాలని, భూ క్రమబద్ధీకరణకు సంబంధించిన పురోగతిపై ప్రతిరోజూ నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## నేత్ర,అవయవ, శరీరం మట్టిలో వృధా పోనీయకండి...

డి ఎం.హెచ్ ఓ .డాక్టర్ ప్రమోద్ కుమార్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జరుగబోయే జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని, మంగళవారం సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో, పెద్దపల్లి జిల్లా డి ఎం.హెచ్ ఓ .డాక్టర్ ప్రమోద్ కుమార్ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, మరణానంతరం ఉపయోగపడే నేత్ర,అవయవ, శరీరం మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి మానవ మనుగడకు తోడ్పడాలని కోరారు.నేత్రదానం అంటే మొత్తం కనుగుడ్డు తీయడం కాదని ,కన్ను పైన ఉన్న పల్చని "కార్నియా " అనే పొర మాత్రమేనని, మరణించిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించకుండా ఇంటి వద్దనే తీసుకోవడం జరుగుతుందని,ఈ కార్నియా మార్పిడి కోసం 15 లక్షలకు పైగా అంధులు వేచి ఉన్నారని, అందులో 60 శాతం మంది 12 సంవత్సరాల పిల్లలు ఉన్నారని ,కాబట్టి పెద్ద మనస్సుతో ,మానవతా దృక్పథంతో ఆలోచించి నేత్రదానం చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని కోరారు .సదాశయ ఫౌండేషన్ గత 16 సంవత్సరాలుగా అవయవ శరీర దానాలపై విశేష కృషి చేస్తుండడం అందులో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో 180 పైన నేత్ర, అవయవ దానం చేయడం అభినందనీయమని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, కొంద్ర.వేణు,నాగవెల్లి. నిఖిల్.జిడి.నవీన్ బైరి వినోద్ మెడికల్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైన సూర్యాపేట ఆర్టిసీ డిపో ఉద్యోగులు.



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: టీజీఎస్ఆర్టీసీ రాష్ట్ర జెఏసి కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఉదయం తెల్లవారు జామున నుంచి నల్ల బ్యాడ్జిలు ధరించి సూర్యాపేట ఆర్టీసీ డిపో ఉద్యోగులువిధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ ఎస్ ఆర్ టి సి జెఏసి హైదరాబాద్ జోన్ నాయకులు సుంకరి శ్రీనివాస్ మాట్లాడుతూ టిజి ఎస్ ఆర్ టి సి ని రాష్ట్ర ప్రభుత్వం లో విలీనం చేయాలని, కొత్త బస్సు లు కొనుగోలు చేయాలని, చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు, మెడికల్ అన్ ఫీట్ అయిన ఉద్యోగుల పిల్లలకు రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జెఏసి నల్లగొండ రీజియన్ కార్యదర్శి ఎస్, ఎస్ గౌడ్ మాట్లాడుతూ 2013, నుంచి 2017 పెండింగ్ లో ఉన్న ఆర్ పిఎస్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. జెఏసి డిపో నాయకులు వి, సేవ్యా ఆర్, సైదులు మాట్లాడుతూ 2021 వేతన సవరణ వెంటనే చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జెఏసి నాయకులురేస్ శ్రీనివాస్ గౌడ్, ఎమ్, లచ్చయ్య,జి, ఏకాంబరము, ఆర్, ఆర్, రావు, బి, సైదులు, సిహెచ్, వెంకటయ్య,జి,ఎల్, రావు, టి, పవన్, టి, విజయ భాస్కర్, ఎన్, సావిత్రి,ఎమ్, మాధవి, డి, యల్లమ్మ, ఉమా మహేశ్వరీ, రాజేశ్వరి, జరీనా బేగం, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సంజీవ స్వామి దేవాలయ భూములను కాపాడాలి

కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మెమోరండం అందించిన బిజెపి నాయకులు
ప్రజా గొంతుక న్యూస్ దోమ కృష్ణ యాదవ్



చేవెళ్ల పార్లమెంట్ ఎంపి, గౌరవనీయులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మంగళవారం బంజారాహిల్స్ లోని తన కార్యాలయంలో దొంగ ఎంకెపల్లి గ్రామస్థులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని బీజేపీ దోమ మండల మాజీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు దొంగ ఎంకెపల్లి గ్రామంలో అన్యాక్రాంతమైన సంజీవ స్వామి దేవాలయ భూములను కాపాడాలని మెమోరండం అందించారు.స్పందించిన ఎంపి విశ్వేశ్వరరెడ్డి దేవాలయ భూముల అక్రమణలో ఎంతటి వారైనైనా ఉపేక్షించేది లేదని, నా పార్లమెంట్ పరిధిలో ఆక్రమణ పరిధిలోని దేవాలయ భూములను పరిష్కరిస్తానని తెలుపుతూ వెంటనే సంబంధిత కలెక్టర్ కు దేవదాయ శాఖకు రిఫర్ చేశారు. అనంతరం దొంగ ఎంకేపల్లి గ్రామాన్ని సంజీవ్ నగర్ గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కిష్టారెడ్డి బీజేపీ నాయకులు ఆంజనేయులు నర్సిములు నాగేంద్రం చెనయ్య తీర్పత్తయ్య పాల్గొన్నారు..

## పాపయ్య యాదవ్ నగర్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పాపయ్య యాదవ్ నగర్ గోకుల యాదవ సంఘం వాసులు ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకల్లో పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ: సంతోషాలతో ఉండాలని కోరుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం భరతనాట్య కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ,వెంకట్రావు యాదవ్, తిరుమల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఏవైఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోప గాని రవి కుమార్




ప్రజా గొంతుక న్యూస్, సూర్యపేట: పెండింగ్లో ఉన్న ఫీజు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏవైఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోప గాని రవి కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ధర్మభిక్షం భవన్లో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విద్యార్థుల హామీలను వెంటనే అమలు చేయాలని అన్ని హామీలను అమలు చేస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని రాష్ట్రంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వీసీల నియామకల జాప్యం లేకుండా వెంటనే నియమించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో విద్యారంగం సమస్యలతో సతమతమవుతుందని, గురుకుల విద్యార్థుల మరణాలు బాధాకరమని గురుకులాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు వారికి ఉన్న సమస్యలు పరిష్కరించి కల్పించి విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని గురుకులాల్లో జరిగిన మరణాలపై విచారణ జరిపించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నామని చెపుతున్న సిఎం రేవంత్ రెడ్డి మీ వద్దే విద్యాశాఖ ఉంది కదా మరి ఎందుకు విద్యారంగానికి ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయటం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, ఎలక్ట్రిక్ స్కూటీలు, అయిదు లక్షల విద్యార్థి భరోసా కార్డు లు మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు హామీలను వెంటనే అమలు చేయాలన్నారు..పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా బిఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేస్తామని చెప్పి ఇప్పుడు పాతవి ,కొత్తవి అనడం సరికాదని వెంటనే ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్రంలోని సంక్షేమ హాస్టలల్లో మౌలిక వసతులు కల్పించి అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు కొత్త భవనాలు నిర్మించి పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు బానోత్ అభి,మరికంటి జలాలు, చరణ్, చేతన్ . పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం రోజున పదవ తరగతి 2003-2004సంవత్సరంలో చదివిన విద్యార్థులు 5000/-ల రూపాయలు వెచ్చించి పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఐడి కార్డులు అందిచారని జిపాఉపా ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, వరప్రసాద్, శ్రీనివాస చారి, అనురాధ, వెంకటేశం లు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలోని కాలువచర్ల గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



ప్రతి రోజు గ్రామాలలో ఇండ్ల నుంచి చెత్త సేకరణ చేయాలని , పారిశుధ్య నిర్వహణ పట్ల అధిక ప్రాధాన్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం కాల్వ చర్ల గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ చర్ల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పంచాయతీ రోడ్లు పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ కట్టుదిట్టంగా చేపట్టాలని, ప్రతిరోజు ప్రతి వార్డు, గ్రామంలోని ఇండ్ల నుంచి తప్పనిసరిగా చెత్త సేకరించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసిసెగ్రిగేషన్ షెడ్ ద్వారా ఎరువుల తయారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో త్రాగునీటి సరఫరా నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, రెగ్యులర్ గా నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. గ్రామంలో రెగ్యులర్ గా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఫాగ్గింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు గ్రామంలోని ఆలయ సమీపంలో రోడ్డు పరిస్థితి గమనించిన కలెక్టర్ ఉపాధి హామీ పథకం కింద ఈ రోడ్డు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలోని పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించిన కలెక్టర్, ప్రతి విద్యార్థి యొక్క ప్రాథమిక ప్రమాణాలు పెంపొందించే దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రామగుండం లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసి గురుకులాల్లో వచ్చిన సమయం మార్పుల గురించి విద్యార్థిణుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శైలజ రాణి, మండల పంచాయతీ అధికారి రమేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.మాధవి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో జరుగు చైతన్య యాత్రను జయప్రదం చేయండి

పి జ్యోతి రెడ్డి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా కమిటీ.రాష్ట్ర అధ్యక్షురాలు

హైదరాబాద్ ఆగస్టు 27 ప్రజా గొంతుక ప్రతినిధి



సెప్టెంబర్ 1న భువనగిరిలో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం మహిళా కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారులకు విశ్వాసం ఉన్నదని ఉద్యమకారులను గౌరవిస్తారు అనే నమ్మకంతో ఉద్యమకారుల ఫోరం ప్రభుత్వానికి మద్దతు పలుకుతా ఉన్నదని ఆమె అన్నారు అదేవిధంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం 25వేల రూపాయల పెన్షన్ 250 గజాలతో ఇంటి స్థలంతో పాటు. హెల్త్ కార్డు బస్ పాసు మిగతా రాయితీలు కల్పించి ఉద్యమకారులను గుర్తించాలన్నారు భువనగిరిలో జరుగు చైతన్య యాత్రకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి ఉమ్మడి హైదరాబాదు నుండి ఉద్యమకారులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు

# పరిసరాల అపరిశుభ్రత కారణంగానే విషజ్వరాలు వ్యాప్తి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నీరు నిల్వ ఉండటం వల్ల వచ్చే ప్రమాదాలపై విస్తృత ప్రచారం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





గ్రామాలలో సీజనల్ జ్వరాల వ్యాప్తి కట్టడి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం గుంజపడుగు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు.గుంజపడుగు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, వైరల్ జ్వరాలకు గురైన గ్రామస్థుల ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వర్షాకాలంలో నిల్వ ఉన్న నీటిలో దోమలు వ్యాప్తి చెంది వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మల్లేరియా చికెన్ గున్యా మొదలగు జ్వరాల వ్యాప్తి దారి తీస్తాయని, ఇండ్లలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత ద్వారా మాత్రమే వైరల్ జ్వరాల ను అరికట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. వైరల్ జ్వరాలు వచ్చిన ఇండ్లలో నీరు నిల్వ ఉండటం గమనించిన కలెక్టర్ వెంటనే నిల్వ చేసిన నీటిని , ఆ స్థలాన్ని శుభ్రం చేయించారు. నీరు నిల్వ ఉండటం వల్ల వచ్చే ప్రమాదాలపై గ్రామంలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్లపై కూడా ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉన్న పక్షంలో దోమలు రాకుండా ఆయిల్ బాల్స్ వినియోగించాలని అన్నారు. గ్రామంలో రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాల అపరిశుభ్రత కారణంగా డెంగ్యూ, మల్లేరియా మొదలగు వైరల్ జ్వరాల వ్యాప్తి పెరిగి ప్రజల ఆరోగ్యం దెబ్బ తింటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ మంథని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణ చందర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉక్కుపాదం మోపె హైడ్రా చట్టం అభినందనీయం

పలువురు పట్టణ నేతలకు సన్మానం

కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

చెరువులు కుంటలు బఫార్ జోన్ లతో పాటు శిఖం ఎఫ్ టి ఎల్ కాల్వలు రోడ్లు దేవాలయ పురావస్తు వక్ భూములు వాగు ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల కబ్జాదారులపై ఉక్కుపాదం మోపె హైడ్రా చట్టం అభినందనీయమని దాన్ని కోరుట్లలో కూడా అమలు చేయాలని తీర్మానించినట్లు కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్ లు తెలిపారు.

మంగళవారం కోరుట్ల లోని సి ప్రభాకర్ గ్రంథాలయంలో జరిగిన ఫోరమ్ సమావేశంలో పట్టణానికి చెందిన పలు అంశాలపై చర్చించారు, భూ కబ్జాలపై అధికారులకు పిర్యాదులు చేయాలని స్థానిక ఎం పి, ఎమ్మెల్యే, అధికార పార్టీ ఇంచార్జీ లను కలిసి హైడ్రా చట్టం కోరుట్లలో అమలు జరిగేల చూడలని కోరనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా పట్టణానికి చెందిన పలువురు నేతలు వివిధ సంఘాల్లో రాష్ట్ర జిల్లా స్థాయిలో ఎదిగినందుకు గాను డాక్టరేట్, జాతీయ సేవ రత్న అవార్డు పొందిన పేట భాస్కర్, జగిత్యాల మున్నురుకాపు సంఘం జిల్లా నూతన అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, బండారు శంకర్ లను ఫోరమ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో ఫోరమ్ నాయకులు రాసకొండ పెద్ద దేవయ్య, రాదం అశోక్, షాహేద్ మహ్మద్ షేక్, సుతారి రాములు, రాస భూమయ్య, ఆలీ నవాబ్, రామిల్ల రాంబాబు, తిరుపతి నాయక్, ఇట్యాల రాజేందర్, నాగేశ్వరరెడ్డి, గణేష్, బుచ్చిరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని ప్రతీ చెరువుపై హైడ్రా బుల్డోజర్ నడిపించాలి...

బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు సురేష్? రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



రాష్ట్ర రాజధాని పరిధిలోని చెరువులు, కుంటల స్థలాలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యక్రమాన్ని రాష్ట్రమంతా విస్తరింపజేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రభుత్వానికి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణాలోని అన్ని జిల్లాలోని చెరువులు, కుంటల స్థలాలను రాజకీయ నాయకులు, బడా వ్యాపారులు, రియల్ సంస్థలు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనితో వేల ఎకరాల్లో ప్రభుత్వ చెరువు, కుంటల భూములు అన్యాక్రాంతమయ్యాయని పేర్కొన్నారు. జిల్లాల్లో ఆక్రమణకు గురైన చెరువులు, కుంటల స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునే బాధ్యతను తెలంగాణా ప్రభుత్వం చేపట్టాలను కోరారు. హైదరాబాద్? డిజార్టర్? మేనేజ్?మెంట్? కమిటీ (హైడ్రా) పరిధిని విస్తరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా బుల్డోజర్ చర్యలు కొనసాగేలా చూడాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో సైతం పలువురు రాజకీయ ప్రముఖులు, వ్యాపారులు కలిసి చెరువులు, కుంటలను కబ్జా చేస్తున్నారని సురేష్? రెడ్డి ఆరోపించారు. చెరువులు, కుంటలు ఫుల్? ట్యాంట్? లెవల్?, బఫర్? జోన్? పరిధిలో నిర్మాణాలు చేస్తు అక్రమిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. జిల్లాలోని చెరువులు, కుంటలు కబ్జా కాకుండ చూడాలని, ఇందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఇప్పటికే అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయాలన్నారు. చెరువులు, కుంటలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టిన వారిలో ఎవ్వరు వున్నా వదిలిపెట్టవద్దని, అధికార, ప్రతిపక్ష పక్షపాతం చూపకుండా తొలగింపులు కొనసాగాలని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలను ఆక్రమించుకున్న వారి చిట్టా రూపొందిస్తామని సురేష్ రెడ్డి ప్రకటించారు.

# త్రాగునీటి సమస్యలను పరిష్కరించండి

గ్రామస్థుల ఆవేదన
ప్రజాగొంతుక,చౌడాపూర్:





ప్రభుత్వాలు మారిన గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు మాత్రం తీరడం లేదంటూ మండల పరిధిలోని బురెడ్డిపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...త్రాగునీటి కోసం ప్రతిరోజు రైతుల పంట పొలాల్లో ఉన్న బోర్ల దగ్గరకు వెళ్లి త్రాగు నీరు తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు.గ్రామంలో ఉన్న బోరు రిపేరుకు వచ్చి నెలలు గడుస్తున్న దానిని బాగు చేయించే నాథుడే కరువయ్యారన్నారు.త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని నెలల నుంచి గ్రామంలో ఉన్న బోర్లు రిపేరుకు రావడం దానిని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.కనీస అవసరాల కోసం నీటి సౌకర్యం కల్పించకుండా అధికారులు కూడా నిర్లక్ష్యం వాయిస్తూ త్రాగునీటికి,నిత్యవసరాలు తీర్చుకోవడానికి కూడా మిషన్ భగీరథ నీరు కూడా సరిగ్గా రాకపోవడంతో గ్రామంలో నీటి సమస్య కొట్టుమిట్టాడుతూనే ఉందన్నారు.ఎన్నోసార్లు అధికారులకు,నాయకులకు మొరపెట్టుకున్న త్రాగునీటి సమస్య మాత్రం తీర్చలేక పోతున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో ఎటుచూసిన చెత్త... గ్రామంలోని చెత్త ట్రాక్టర్ రాకపోవడంతో ఎటుచూసిన చెత్త,చెదారంతో పేరుకుపోయింది.దానికి తోడుగా గ్రామంలో గడ్డి,పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి.ప్రస్తుతం వర్షం కాలం కాబట్టి వేపుగా పెరిగిన పిచ్చి మొక్కలో విష సర్పలు నివాసం ఉండడానికి అనుకూలంగా ఉండి అవి అప్పుడప్పుడు ఇండ్లల్లోకి ప్రవేశస్తున్నాయి.వాటితో చిన్న పిల్లలకు,గ్రామస్తులకు ఎంతో ప్రమాదం ఉందన్నారు.సంబంధిత అధికారులు,రాజకీయ పార్టీల నాయకులు ఇప్పటికైనా మా బాధను అర్థం చేసుకొని తాగునీటి సమస్యతో పాటు పలు సమస్యలను పరిష్కారించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## నేడు సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరిగే గద్దర్ గాన స్మరణ సభ విజయవంతం చేయండి.

తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు.



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: నేడు సూర్యాపేట శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగే గద్దర్ గాన స్మరణ సభ ను విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులూ, ప్రజలు, యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమన్ని విజవంతం చేయాలనీ తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గద్దర్ జీవితం మొత్తం పిడిత ప్రజల కోసమే జీవించడని,పేద ప్రజలను, పిడిత ప్రజలను చైతన్యం చేస్తూ దేశంలోని అనేక ప్రాంతాలలో తన గళం విప్పాడని అన్నారు.తెలంగాణ ఉద్యమం లో గద్దర్ కీలక పాత్ర పోషించరాని,మలి దశ తెలంగాణ ఉద్యమం లో తన ఆట, పాటలతో సమైక్య పాలకుల దోపిడీ విధానాలు ఎండగట్టారని, అనేక నిర్భందలను, అక్రమ కేసులను ఎదుర్కొన్ని ప్రజలను చైతన్యం చేస్తూ ఉద్యమాలు నిర్మిస్తున్న సమయంలోనే నాటి సమైక్య పాలకుల కనుసన్నాల్లోనే 1997 ఏప్రిల్ 06వ తేదీన గద్దర్ ని అంతమోందించాలానే కుట్రలో భాగంగా గద్దర్ పై గుర్తు తెలియని వ్యక్తుల కాల్పుల దాడి జరిగింది అని, నాటి కాల్పుల ఘటన తర్వాత ఆపరేషన్ చేసి బుల్లెట్లు తొలగించిన, మరొక బుల్లెట్ గద్దర్ శరీరం లోనే , గద్దర్ 2023 ఆగస్టు 06 న మృతి చెందే వరకు ఉంది అని,గద్దర్ పోలీస్ అక్రమ కేసులకు, నిర్భందలకు, లాఠీ దెబ్బలకే కాదు, బుల్లెట్ లకు కూడా భయపడని యోధులు అని చెప్పారు. ప్రభుత్వం ఉద్యోగం వదిలి, ప్రజల కోసం గోసి, గొంగడి వేసి , తన ఆట పాటలతో పిడిత ప్రజలను చైతన్యం చేస్తూ దోపిడీ పాలకులపై తన ధిక్కార స్వరాన్ని వినిపించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ త్యాగాన్ని స్మరించుకుంటూ ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రం లో గద్దర్ గాన స్మరణ కార్యక్రమనికి విద్యార్థి, యువత, మేధావులు, తెలంగాణ ఉద్యమ కారులు, కళాకారులూ, అన్ని రంగాల ప్రజలు హాజరై విజవంతం చేయాలనీ కోరారు.

# కొమరం భీం విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో కొమరం భీం విగ్రహ ఏర్పాటుకు ములకపాడు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం ప్రక్కనగల ఖాళీ స్థలాన్ని ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ పరిశీలించారు. అదేవిధంగా ఈ ప్రదేశంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మండల తాసిల్దార్ ఎం. అశోక్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంపై స్పందించిన తాసిల్దార్... సంబంధిత ఆర్ఐ ను, సర్వేయర్ ను విగ్రహ ఏర్పాటుకు ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ సూచించిన స్థలాన్ని పరిశీలించమని ఆదేశించడంతో వారు ములకపాడు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం పక్కన గల స్థలాన్ని వారు పరిశీలించారు. అనంతరం ఆదివాసీ నాయకులు సోయం కామరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఐక్య కార్యచరణ గౌరవాధ్యక్షులు కొమరం దామోదర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఆదివాసీ పోరాట యోధుడు నైజం సర్కారుపై జల్,జంగిల్, జమీన్ సాధన కొరకు పోరాటం చేసి అసువులు బాసిన వీరుడు కొమరం భీమ్ వారి జయంతి,వర్ధంతి వేడుకలు నిర్వహించుటకు విగ్రహం కొరకు అందరం కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా ఆదివాసి సంఘ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కుంజా శ్రీనివాసరావు, కణితి రాముడు, ముర్రం వీరభద్రమ్, కారం పుల్లయ్య, మాజీ జడ్పిటిసి తెల్లం సీతమ్మ,ఎంపీపీ రేసు లక్ష్మి, వర్స ముద్దరాజు,తునికి కామేశరావు, సొందే మల్లుదొర,తెల్లం శ్రీనివాసరావు, వాగె కృష్ణ,పర్శిక కోటేశ్వరరావు, కూర్ర బోర్రయ్య,కారం గోపాల్,కణితి ముత్తయ్య, సరీయం వీరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవాగు ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక ఆగస్టు 27 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రదినిధి

అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి లో పెద్దవాగు ప్రాజెక్ట్ గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా గండిపడి పూర్తిగా తెగిపోయిన సందర్భంగా వెంటనే ప్రభుత్వం శాశ్వత మరమ్మత్తులు ప్రారంభించి దిగువ ఆయకట్టు రైతులకు వ్యవసాయానికి నీరందించడానికి కొనసాగుతున్న పనులను.స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పరిశీలించి ఒక్క వారంలో పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ ఒక వారంలో మీ పొలాలకు వ్యవసాయానికి నిరంధిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు,రైతులు,సమీప గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటలిజెన్స్ సీఐ కిషన్ ను అభినందించిన

ఇంటెలిజెన్స్ డిజిపి బి శివధర్ రెడ్డి
ఆరు ఫుల్ మార్తాన్ మెడల్స్ సర్టిఫికెట్లు అందుకున్న సిఐ దుబ్బ కిషన్
వలిగొండ ఆగస్టు 27. ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ.మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామానికి చెందిన దుబ్బ కిషన్ హైదరాబాదులో ఇంటలిజెన్స్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తూ ఫుల్ మార్తాన్ పరుగును నాలుగు గంటల 28 నిమిషాల్లో పూర్తి చేసిన సందర్భంగా ఇంటలిజెన్స్ డిజిపి బి శివధర్ రెడ్డి అభినందించారు ఇప్పటివరకు సిఐ కిషన్ హైదరాబాదులో 2021 2022 2023 2024 మొత్తం 4 ఫుల్ మార్తానులను మరియు 2023 2024 జనవరిలో ముంబైలో నిర్వహించిన ఫుల్ మార్తానులను రెండు మెడల్స్ ను కైవసం చేసుకుని ఇప్పటివరకు ఆయన 6 ఫుల్ మార్తాలను విజయవంతంగా పూర్తి చేసి మెడల్స్ ను సర్టిఫికెట్లను అందుకున్న సందర్భంగా ఆయన తోటి అధికారులు స్నేహితులు గ్రామస్తులు సీఐ కిషన్ ను అభినందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు

## బాల పురస్కారం కోసం ఆగస్టు 31 లోపు దరఖాస్తుల సమర్పణ...

– జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కొరకు ఆసక్తి గల బాల, బాలికలు తమ దరఖాస్తులను ఆగస్టు 31 లోగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరపున ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2024-25 సంవత్సరానికి సంబంధించి అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు ఆగస్టు 31 లోగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాల, బాలికలు ఆవిష్కరణ, సృజనాత్మక, సామాజిక సేవ పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి సైన్స్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి, అర్హత గలవారు ఆగస్టు 31 లోపు ఆన్ లైన్ %ష్ట్రజూ://ఘఝతీసం.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆగస్టు 30లోపు రికార్డు అసిస్టెంట్ పోస్ట్ కొరకు దరఖాస్తు సమర్పించాలి....

– ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారధి సొసైటీ మెంబర్ సెక్రెటరీ
ప్రజా గుంతక పెద్దపల్లి ప్రతినిధి:

ఆగస్టు 30లోపు సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నందు రికార్డు అసిస్టెంట్ పోస్ట్ కొరకు దరఖాస్తు సమర్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారధి సొసైటీ మెంబర్ సెక్రెటరీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఖాళీగా ఉన్న రికార్డ అసిస్టెంట్ ఉద్యోగం కొరకు పెద్దపల్లి జిల్లా నివాసులై ఉండి ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ పరీక్ష పాసై మెడికల్ రికార్డుల నిర్వహణ యందు ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిప్లమా ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు, మెడికల్ రికార్డుల నిర్వహణ నందు అనుభవం కలిగిన అభ్యర్థులు పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ లోనే జిల్లా ఉపాధి కార్యాలయ ఆవరణలో గల భారతదేశంలో ఆగస్టు 30 సాయంత్రం ఐదు గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని వారధి సోసైటి మెంబర్ సెక్రెటరీ ఆ ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందజేసిన ములుగు జిల్లా పాత్రికేయులు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 27: జర్నలిస్టుల సమస్యలపై ములుగు జిల్లా పాత్రికేయుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవా వర్మ కు మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన గవర్నర్ గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని విలేకరులు గత 15 సంవత్సరాలకు పైగా ఇళ్లు,ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారని, గత రెండు సంవత్సరాల క్రితం సుప్రీంకోర్టు జర్నలిస్టులకు సానుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం ఇంటి స్థలాలను ఇవ్వక పోవడంతో నిరాశ చెందామన్నారు. డిసెంబర్ 2023లో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులలో మళ్ళీ ఆశలు చిగురించాయని, ములుగు జిల్లా కేంద్రంలో, ఆయా మండల పరిధిలలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, అక్రెడిటేషన్లతో సంబంధం లేకుండా జే.హెచ్.ఎస్ పథకం కింద అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రభుత్వ, ప్రైవేటు, కార్పోరేట్, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల న్నింటిలోనూ, వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జంగిలి కోటేశ్వరరావు, గుర్రం శ్రీధర్, పిట్టల మధుసూదన్, జినుకల ప్రభాకర్, ఎనగందుల కొమురయ్య, చుంచు రవి, గంద్రకోట విష్ణు,దూడబోయిన రాకేష్, జాలిగపు శ్రీనివాస్, నర్ర రఘువీర్, తిరుమల్ రెడ్డి, చుంచు రమేష్, సంఘ రంజిత్, ఆవుల వెంకన్న, చల్లగురుగుల రాజు, కవ్వంపల్లి అనిల్ కుమార్, కూనూరు మహేందర్, గుగ్గిళ్ళ సృజన్, పొన్నాల స్వామి, కంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదువరులను ఆశీర్వదించిన ఎంపి



ప్రజా గొంతుక న్యూస/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహగౌడ్ కూతురు ప్రణయ%డ%భార్గవ్ గౌడ్ నూతన వధూవరులనుభువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, కోరగొని లింగస్వామి, కొయ్యడ సైదులు, అంతటి బాలరాజు, బొడిగె బాలకృష్ణ, జిల్లా నాయకులు ఉబ్బు వెంకటయ్య,మొగుధాల రమేష్, చిలువేరు శ్రీశైలం, చెరుకు లింగస్వామి, ఆవుల యేసు,ఎండి యేజాస్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# వాన కాలం పంట నుండి రైతులకు 500/- రూపాయల బోనస్ ఇస్తాం..

రేషన్ కార్డులు లేని వారికి త్వరలోనే జారీ చేస్తాం
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





పెద్దపల్లి మండలం, తుర్కలమద్దికుంట గ్రామంలో మంగళవారం పెద్దపల్లి నుండి తుర్కలమద్దికుంట అలాగే తుర్కల మద్దికుంట నుండి కాచాపూర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం అలాగే ఆంజనేయ స్వామి ఆలయం నుండి మద్దికుంట పాఠశాల చౌరస్తా వరకు 1200 మీటర్ల సి.సి రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు మరియు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ ఎ.ఈ మరియు గ్రామస్తులతో కలిసి పనులను పర్యవేక్షించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు తదుపరి గ్రామస్తులు ఎమ్మెల్యే ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం 33 ఫిట్ల రోడ్డు వెడల్పుతో పాటు రెండు పక్కల డ్రైనేజీ నిర్మాణం కోసం గ్రామస్తుల ఆలోచనతో ముందుకు పోవడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.రోడ్డు వెడల్పు లో భాగంగా 4 నుండి 5 ఇండ్లు సంబందించిన సమస్య ఉంటే మా గ్రామ నాయకుల సహకారంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి వారందరికీ నష్టం కాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులందరి ముందు హామీ ఇవ్వడం జరిగింది.గ్రామంలో ఉన్న సమ్మక్క- సారళమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా హనుమాన్ విగ్రహం నుండి కెనాల్ ద్వారా మేరపల్లి, తెనుగుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మాణం కోసం ప్రపోసల్ చేయడం జరిగింది అని దానితో పాటు రాబోయే సమ్మక్క సారళమ్మ జాతర వరకు సి.సి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.కాచపూర్ నుండి మద్దికుంట మార్గం మధ్యలో ఉన్న 2 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం కోసం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడం జరిగింది అలాగే ఎన్నికల సమయంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటి ఇంటికి విజ్ఞన్న నినాదంతో మద్దికుంట గ్రామానికి వచ్చినప్పుడు గ్రామస్తులు రోడ్డు కావాలని అడగడంతో ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణం దసరా వరకు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనిది అని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణమాఫీ ప్రకటించారని ఎన్నికల హామీకి కట్టుబడి ఉండి రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది. అర్హులైన ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందని ప్రతిపక్షాలు చేసే విమర్శలను రైతుల నమ్మకూడదని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్నిచోట్ల సాంకేతిక లోపాల వల్ల, మరికొన్ని చోట్ల బ్యాంకుల తప్పిదం వల్ల రైతులకు రుణమాఫీ అందలేదని వాటన్నిటిని సవరించి పూర్తిస్థాయిలో రుణమాఫీ అందజేస్తామని రైతులు నిరాశ చెందవద్దని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పాతాళ లోకంలో పడదేసిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు కొన్నిచోట్ల రైతుల ముసుగులో రుణమాఫీ ఆందోళనలు పాల్పడుతున్నారని వారికి రైతులే తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. రుణమాఫీ పై తోడు దొంగలైన కేటీఆర్, హరీష్ రావులు అబద్దాలతో పోటీపడి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు.అలాగే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ప్రాణాలను బలి తీసుకుందని విమర్శించారు. బిజెపి పార్టీ అధికారంలో ఉన్న ఏ ఒక్క రాష్ట్రంలో కూడా రుణమాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహా అద్భుత కట్టడం రామప్ప దేవాలయం :: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ





రామప్ప శిల్ప సంపద రమణీయం.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు ఆగస్టు 27: రామప్ప దేవాలయం మహాద్భుత కట్టడమని, దేవలయ శిల్ప సంపద రమణీయంగా ఆకర్షణీయంగా ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.

మంగళవారం ములుగు జిల్లా పర్యటన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రామప్ప దేవాలయా నికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం శాసనసభ సభ్యుడు తెల్లం వెంకటరావు , భూపాలపల్లి శాసనసభ సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు , గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్,ఎస్పీ శబరిష్ లతో కలిసి రామప్ప దేవాలయానికి చేరుకున్నారు.మొదటగా రాష్ట్ర గవర్నర్ ఆలయ ప్రాంగణం లో పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు.దేవాలయ వేద పండితులు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.రుద్రేశ్వరుడినీ దర్శించుకుని గవర్నర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ మండపంలో గవర్నర్ ను పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు.అనంతరం ప్రొఫెసర్ పాండురంగారావు రామప్ప దేవాలయం ప్రత్యేక విశిష్టత ఐనా నీటిపై తేలియాడే ఇటుక ను ప్రత్యేకంగా గవర్నర్ కు వివచించారు. ఆలయ చరిత్ర , శిల్పసంపద రమణీయత ఆలయ గైడ్ కూలంకషంగా గవర్నర్ కు వివరించారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ మీడియా తో మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం కట్టడం , చరిత్ర , శిల్ప సంపద, ఎంతో రమణీ యంగా ఉందని, దేవాలయాన్ని సందర్శించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అనంతరం రామప్ప హరిత కాటేజ్ లను, సరస్సును సందర్శించారు. నీటిపారుదల శాఖ ఈఈ రామప్ప సరస్సు విస్తీర్ణం ఆయకట్టు తదితర వివరాలను గవర్నర్ కు మ్యాప్ ద్వారా వివరించారుఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏటూరు నాగారం పిఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆర్ఎంపీ పీఎంపీ వైద్యుల సేవలు నిలిపివేత....

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

ఆర్.ఎం.పి అండ్ పీఎం పి లపై టి ఎస్ ఎం సి దాడులకు నిరసనగా ఆర్ఎంపి అండ్ పి.ఎం.పి వైద్యులు ఈ నెల 29 నుండి గ్రామాల్లో ఆర్ఎంపీ పీఎంపీ వైద్యుల సేవలు నిలిపివేస్తున్నట్లు ఆర్.ఎం.పి పి.ఎం.పి ల సంఘం జిల్లా అధ్యక్షులు టి శ్రీనివాసమూర్తి పిలుపునిచ్చారు. అలాగే 29 గురువారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లి అంబేద్కర్ విగ్రహం వద్దకు ఆర్ఎంపీలు అండ్ పిఎంపీలు అందరూ తప్పక హాజరు కాగలరు. ప్రభుత్వం స్పందించే వరకు నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు . గ్రామాల్లో ఏళ్లుగా కొనసాగిస్తున్న వృత్తిని అర్ధాంతంగా మూసివేయడం వలన ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు .దీనికి ప్రజలందరూ సహకరించగలరని మనవి. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం పి, పి ఎంపి ల జిల్లా గౌరవ అధ్యక్షులు అజీజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి ఎస్ శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి రామగిరి శంకర్ , వివిధ మండలాల అధ్యక్షులు , కార్యదర్శులు పాల్గొన్నారు.



# పర్ణశాల దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, తిరువారాధన, ఉంజల్ సేవ కార్యక్రమాలు నిర్వహించి, విశేష శ్రీకృష్ణ అష్టోత్తర శతనామార్చన పూజ, విశేష ప్రసాద నివేదన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా 28వ తారీకు బుధవారం ఆలయ ప్రాంగణంలో ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించబడనని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అనిల్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకుడు, మదన్మోహన్ ఆచార్యులు , శివశం కిరణ్ కుమార్ ఆచార్యులు, అర్చకులు నరసింహాచార్యులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల మున్సిపల్ మరియు మండల శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి మరియు చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ, సమావేశం స్థానిక పద్మావతి ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 2 న ప్రధాని నరేంద్ర మోడీ సభ్యత్వ నమోదు తో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలియజేశారు. తరువాత ప్రతి పోలింగ్ బూతులో సభ్యత్వ నమోదు పండగ నిర్వహించాలని, చౌటుప్పల్ లో అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలని, ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు చేయాలని, గతంలో భారతీయ జనతా పార్టీకి 18 కోట్ల సభ్యత్వం దేశవ్యాప్తంగా ఉన్నదని, ఈసారి 25 కోట్లు దాటుతుందని, భారతీయ జనతా పార్టీ 2047 వరకు అధికారంలో ఉంటుందని, 2047 వరకు వికసిత భారత లక్ష్యంగా పనిచేయాలని, నేషన్ ఫస్ట్, నెక్స్ట్ పార్టీ, సెల్ఫ్ లాస్ట్ లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేసి రేపు స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలలో కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కావాలని, 88 00 00 20 24 మిస్డ్ కాల్ ఇచ్చి ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యులుగా చేరవచ్చని, ఈ సభ్యత్వ కార్యక్రమం సెప్టెంబర్ 2న ప్రారంభమై సెప్టెంబర్ 25 వరకు మొదటి విడత ఉంటుందని, సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 15 వరకు రెండవ విడత ఉంటుందని, సర్వ వ్యాప్తి, సర్వస్పర్శి నినాదంతో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి గారు, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ గారు, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, జిల్లా కార్యదర్శి చిరంజీవి, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, దాసోజు భిక్షమాచారి, కైరం కొండ అశోక్, కట్ట కృష్ణ, మిరియాల రవి, రాధారపు సత్తయ్య, బుడ్డ సురేష్, కడవేరు పాండు, నల్ల శివప్రసాద్, కాయితి ముత్యాలు, ఎర్రగోని శివకుమార్, పాలెం అశోక్, గజం ఆనంద్ ,బొంగు పాండు, మార్గం స్వామి, మందుల శ్రీశైలం, కానుగు కొండల్, ఒరగంటి భాను ప్రకాష్, ఇటికాల దామోదర్ రెడ్డి, కానుగు ప్రవీణ్, బాతరాజు లింగస్వామి, బడుగు ధనుంజయ, బింగి వంశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితునికి జైలు శిక్ష

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి:

ఇంటి పక్క వారితో చిన్న తగాదాలు మనసులో పెట్టుకొని ఇనుప రాడు, కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేసిన నేరంలో నిందితుడు అంకమల్ల కనకయ్య ( 45) కు మూడు సంవత్సరాలు జైలు శిక్ష,2500 రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీలేఖ మంగళవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గంగాధర మండలం వెంకటాయపల్లి కి చెందిన నల్లాల పోచయ్యకు,అదే గ్రామానికి చెందిన అంకమళ్ళ కనకయ్యల కుటుంబాల మధ్య పెంటకుప్ప విషయంలో గొడవలు జరిగాయి. పోచయ్య కొడుకు అనిల్ కు కనకయ్యల మధ్య కూడా గొడవలు జరిగు తుండేవి దాంతో కనకయ్య అనిల్ పై కక్ష పెంచుకున్నాడు. తేదీ 28 మే 2022న రాత్రి అనిల్ అతను భార్య పుష్ప వారి ఇంటి దాబా పై పడుకొని ఉండగా మధ్య రాత్రి కనకయ్య ఇనుపరాడు, కత్తి తో వెళ్లి అనిల్ తోపాటు ,అతని భార్య పుష్ప పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు . ఈ సంఘటనపై అనిల్ తండ్రి గంగాధర పోలీసులకు ఫిర్యాదు చేయగా కనకయ్య పై కేసు నమోదు చేయగా, సిఐ రవిందర్ దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం లక్ష్మణ్ కోర్టులో ప్రవేశపెట్టి విచారించారు. సాక్షాదారాలు పరిశీలించిన జడ్జి శ్రీలేఖ నిందితుడు కనకయ్యకు జైలు శిక్ష జరిమానా విధించారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయాలు...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి మండల రాగినేడు గ్రామానికి చెందిన పొన్నం శ్రీనివాస్ (51) రోజు వారి పనిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో సోమవారం గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. ఒక చేయి విరగడం, తీవ్ర గాయాలు అయినట్లు కల్లుగీత కార్మికులు, కుటుంబ సభ్యులు తెలిపారు. అతనిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:





ఓదెల మండలం పరిధిలోని పిట్టలయ్య పల్లె గ్రామ ప్రజలు పలు విష జ్వరాలతో బాధపడుచున్న దృశ్య పెద్దపల్లి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ని కలిసి విషయం విన్నవించుకోగా అతను వెంటనే స్పందించి కరీంనగర్ పట్టణానికి చెందిన కెల్విన్ హాస్పిటల్ వారి సౌజన్యయంతో, నల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయించి శిబిరానికి వచ్చిన ప్రజలకు తగు సూచనలు ఇచ్చి ఉచితంగా మందులు, టానిక్ లు, అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్ల ఫౌండేషన్ చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి వారితో పాటు కెల్విన్ హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు, స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు గట్టు రాము, మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు, నల్ల ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత అధ్యక్షులు గణేశ్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల కేంద్రతెలుగు దేశం పార్టీ కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపల్ టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు బొదుల గణేష్ జన్మదిన వేడుక సంధర్భంగా కేకే కట్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మరియు చౌటుప్పల్ మండల అద్యక్షులు బడుగు లక్ష్మయ్య చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి వర్కల వెంకటేశం గౌడ్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు, సంజయ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టర్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రైతులకు ఎలాంటి ఆకాంక్షలు లేకుండా 2 లక్షలు రుణమాఫీ చేయాలని కలెక్టర్లకు సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం మరియు సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కోడం స్వామి మరియు కార్యకర్తలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# హైడ్రా కు మా పూర్తి మద్దతు .....

## ఎన్ ఎచ్ అర్ సి రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి.



ప్రజా గొంతుక డెస్క్

ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్ ఎచ్ ఆర్ సి కార్యాలయం ముందు హైడ్రా ప్రణాళికకు మద్దతుగా, అంతే కాకుండా ఈ పద్ధతిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లకలకు కూడా విస్తరంప చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందివ్వడం జరిగింది...నగరం నడిబొడ్డున ఉండే హుస్సేన్‌సాగర్‌తోపాటు%ౌ% దశాబ్దాలుగా హైదరాబాదీల దాహార్తిని తీర్చిన జంట సాగరాలను వేలాది చెరువులను తవ్వించారు. ఈ సరస్సులను సంరక్షించి వారసత్వ సంపదగా భవి ష్యత్ తరాలకు అందించా ల్సిన బాధ్యతను విస్మరిస్తూ చెరువులను చెరబడుతుం డటమే నేటి దౌర్భాగ్యమ్అందుకే ఇప్పుడు హైడ్రా రంగంలోకి దిగింది%ౌ% నగరం లోని సరస్సులకు పూర్వవై భవం తెచ్చేందుకు ప్రయత్ని స్తోంది.హైదరాబాద్ కోటిన్నర జనాభాను కడుపులో పెట్టుకున్న విశ్వ నగరం. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సగం కుటుంబాలకు ఆసరా మన హైదరాబాద్. తెలుగు రాష్ట్రాలే కాదు దేశం నలుమూలల నుంచి ఇక్కడి వచ్చి ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకుంటున్న వారు లక్షల్లోనే ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరం విశ్వనగరం గా వర్ధిల్లాలని ఐదు శతాబ్దా ల క్రితమే మన పూర్వీకులు దీవించారు. అందమైన నగ రం నిర్మించాలని%ౌ% నగరం నలుమూలలా సరస్సులను తవ్వించారు. కబ్జాలు చేస్తూ కోట్ల రూపాయల సంపాదన హైదరాబాద్ ఎంత బాగుం టే మనం అంత బాగుంటాం అనేది మన పూర్వీకుల ఆలోచన.కానీ, ప్రస్తుతం ఇక్కడున్న వారికి హైదరాబాద్ చరిత్ర తో పనిలేదన్నట్లే వ్యవహరి స్తున్నారు. అందమైన హైద రాబాద్.. ఆరోగ్య హైదరా బాద్.. ప్రశాంత హైదరాబాద్ కోరుకుంటూనే ఎవరికి తోచి న విధంగా వారు విధ్వంసం సృష్టిస్తున్నారు.సువిశాల రోడ్ల కోసం, అత్యాధునిక వసతుల కోసం నగరం నడిబొడ్డున ఉన్న చెరువులు, నాలాలను కప్పేస్తున్నారు. కబ్జాలు చేస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. పైసలు వస్తున్నాయని సంబరమే కానీ, భవిష్యత్ తరాలను నాశనం చేస్తున్నామని ఏ ఒక్కరూ ఆలోచించడం లేదు. ఇలాంటి వారి అత్యాశ ఫలితమే.. చిన్న వర్షం కురిసినా నగరంలో వరద పోటెత్తు తోంది%ౌ% ఈ సమస్య పరిష్కా రంతోపాటు భవిష్యత్ తరా లకు భద్రత కల్పించేందుకు ఇప్పుడు హైడ్రా రంగంలోకి దిగింది.హైదరాబాద్ సిటీ పెరుగు తున్న కొద్దీ సమస్యలు రెట్టింపు అవుతున్నాయి. ఓ వైపు అభివృద్ధి సూచికలుబలంగాకనిపిస్తున్నాయని ఆనందపడాలో%ౌ%చేసిన తప్పులూ వెంటాడుతు న్నాయని చింతించాలో తెలియని దుస్థితి. ఐదేళ్లు.. పదేళ్లుగా చేసిన తప్పులు కాదు.. మూడు, నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న తప్పులు ఇప్పుడు హైదరాబాద్ నగరాన్ని వెంటాడుతున్నారు. ఆ తప్పులు సరిదిద్దడం అంత తేలిక కాదు. కానీ, ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయమే తీసుకుంది. చెరువులను చెరబట్టిన వారి భరతం పడుతూ హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చింది అది ఆదర్శనియం..అలాగే తెలంగాణ మొత్తం ప్రతి జిల్లాలో సైతం ఈ విధంగా ప్రతి నియోజకవర్గంలో సైతం హైడ్రా మాదిరిగా ఉండాలి అని అలాగే హైడ్రాకు ఏ విధంగా సహకారం అధిస్తున్నామో ఆ విదంగా ప్రతి జిల్లాకు మా జాతీయ మానవ హక్కుల సంఘము సహకరిస్తుంది అని తెలియజేస్తున్నాము.ఈ సందర్భంగా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం ప్రతి జిల్లాలో తొందరగా తీసుకోస్తారు అని తెలంగాణ ప్రభుత్వన్నీ మా సంస్థ ద్వారా కోరుకుంటున్నాం అన్నారు.

## బెయిల్ మంజూరు చేయడం హర్షనియం

టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి



ప్రజా గొంతుక

ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

ఢిల్లీ లిక్కర్ పాలసీతో ఏ మాత్రం సంబంధం లేకున్నా తమ పార్టీ ఎమ్మెల్సీ, కల్వకుంట్ల కవితపై ఈడీ అక్రమంగా కేసు బనాయించి 168 రోజులు అన్యాయంగా జైల్లో వేయించడం తీవ్ర బాధాకరమని బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి అన్నారు లిక్కర్ పాలసీతో ఆమెకు ఎటువంటి ప్రమేయం లేదని కుట్ర ఫన్నీ అన్యాయంగా, అక్రమంగా కేసులు పెట్టారు అని,కవితకు బెయిల్ మంజూరు కావడం పట్ల తెలంగాణ ప్రజలు, మహిళామణులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. జనగామ ఎమ్మెల్యే పై తెలంగాణ ప్రభుత్వం కావాలనే అక్రమ కేసులు పెట్టిన, ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే నాయకుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి అని అన్నారు. రాజేశ్వర్ రెడ్డి వెంట జనగామ ప్రజానీకం ఉందని తెలియజేశారు.

**కాలియా చిట్టిబాబుకు బియ్యం అందజేత**



వి ఎస్ నగర్ గ్రామానికి చెందిన కాలియా చిట్టిబాబు భార్య శాంతమ్మ అనరోగ్యంతో మరణించాడంతో అదే గ్రామానికి చెందిన గొడుగు సతీష్, సందీప్ బ్రదర్స్ కాలియా చిట్టి బాబును పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు.

## ఆర్థిక సాయం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చున్నపేట మండలంలోనికట్కూరు గ్రామానికి చెందిన బొడ్డు కరుణాకర్ ఆకస్మికంగా మరణించాడు అనివ విషయం తెలుసుకున్న చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఐదు వేల రూపాయలు అందించారు, అనంతరం వారు మాట్లాడుతూ, కర్ణాకర్ పిల్లల చదువుల నిమిత్తము భవిష్యత్తులో సహాయం అందిస్తామని వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు, ఇతని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయం కోసం నా వంతు కృషి చేస్తానని ఆ కుటుంబానికి భరోసానిచ్చారు, ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ కక్ష సాధింపు....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



రాజకీయ కక్ష సాధింపు చర్య లో భాగంగానే కాంగ్రెస్ ప్రభు త్వం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ డ్డిపై తప్పుడు కేసులు పెట్టడం జరుగుతుందని, ఇప్పటికై సీఎం రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగల కర్ణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పల్లా రాజేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా లు చేయడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి కలుగుతుందన్న ఇంటలిజెన్స్ నివేధిక అధారంగా పల్లాపై తప్పుడు కేసులు నమోదు చేయడం జరగిందన్నారు. హైడ్రా చర్యలతో ప్రజలను హై డ్రామా గురిచేస్తూ భయబ్రాంతులకు గురిచేస్తుందన్నారు. పల్లా కేసులు కొత్తేమి కాదని తెలంగాణ ఉధ్యమ సమయంలోనే ఎన్నో కేసులు నమోదు కావడం జరిగిందని ఇప్పటికైనా సీఎం రేవంతరెడ్డి బీఆర్ ఎస్ ఎమ్మెల్యే, నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు